సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00

సంపుటి: 15

సంచిక: 295

ఆదివారం

15-1-2023



'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు'

SIMULTANEOUSLY PRINTED AT RAJAMAHENDRAVARAM | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



HAPPY BIRTHDAY
జగనన్న సైనికుడు..
మా జోగన్నకు
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY
BIRTHDAY
DEAR
LEADER
కె. రామకోటేశ్వరరావు (బాల)
కేతనకొండ, ఇబ్రహీంపట్నం, విజయవాడ.
మండలి రామకృష్ణ
మేనేజింగ్ డైరెక్టర్
Evergreens Aveanues Pvt. Ltd.,


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+8+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 7.00   సంపుటి: 15   సంచిక: 295

SUNDAY Special   ఆదివారం 15-1-2023



'నా అక్కలూ..చెల్లెళ్లు... తమ్ముళ్ల కళ్లలో వెలుగులు చూసినపుడే నా నిజమైన పుట్టిన రోజు'



మెరిసిన శ్వేత, షఫాలీ

తొలి అండర్-19 టి20 ప్రపంచకప్‌ను భారత మహిళల జట్టు ఘన విజయం తో మొదలుపెట్టింది. శ్వేత, షఫాలీ వర్మ రాణించడంతో ఏడు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 166/5 పరుగులు చేయగా.. భారత్ 16.3 ఓవర్లలో 170/3 పరుగులు చేసింది.

- వివరాలు 6లో



క్లీన్‌స్వీప్ లక్ష్యంగా..

తిరువనంతపురంలో నేడు భారత్, శ్రీలంక మధ్య మూడో వన్డే జరగనుంది. మరో విజయంతో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని భారత్ భావిస్తుండగా, టి20ల తరహాలో కనీసం ఒక విజయంతోనైనా ముగించి పరువు నిలబెట్టుకోవాలని శ్రీలంక కోరుకుంటోంది.

- వివరాలు 6లో


SIMULTANEOUSLY PRINTED AT RAJAMAHENDRAVARAM | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు

భారత ఆర్చరీ సంఘం నిర్వహిస్తున్న ఓపెన్ సెలెక్షన్ ట్రయల్స్‌లో ఏపీ అమ్మాయి జ్యోతి సురేఖ ప్రపంచ రికార్డు నెలకొల్పింది.

వివరాలు 6లో ▸



మంచే జరుగుతుంది

పెళ్లయ్యాక తొలి పండుగ జరుపుకుంటున్న సినీ నటి హన్సిక.. సంక్రాంతి సంబరాల గురించి చెప్పిన విశేషాలు..

వివరాలు 6లో ▸



నాదల్, జొకోవిచ్‌లపైనే దృష్టి

23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ లక్ష్యంగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో బరిలోకి దిగుతున్న నాదల్‌తో పాటు జొకోవిచ్‌పై అందరి దృష్టి నెలకొంది.

వివరాలు 6లో ▸



సాకేత్ జోడీకి టైటిల్

సాకేత్ మైనేని(ఏపీ), యూకీ బాంబ్రి(ఢిల్లీ) జోడీ బ్యాంకాక్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్ టోర్నీలో విజేతగా నిలిచారు.

వివరాలు 6లో ▸



173 రకాలతో విందు భోజనం

హైదరాబాద్ అల్లుడికి భీమవరం మామ అతిథి మర్యాద

సాక్షి, భీమవరం: గోదావరి జిల్లాలంటేనే వెటకారానికి, మమకారానికి పెట్టింది పేరు. గోదావరి వాసుల అతిథి మర్యాదలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన వ్యాపారవేత్త తటవర్తి నాగభద్రిలక్ష్మీనారాయణ(బద్రి)–సంధ్య దంపతులు తమ అల్లుడు చవల పృథ్వీగుప్తకు ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 173 రకాల వంటలతో శనివారం విందు భోజనం పెట్టి అబ్బుర పరిచారు. సేమ్యదద్దోజనం, పెసర పునుకుల పలావు, కొబ్బరి పలావు, పెసర వడలు, తమలపాకు బజ్జీ, వంకాయ బజ్జీ, స్వీట్స్‌లో శనగపప్పు బూరెలు, పాకం గారెలు, ఎర్రసూక హల్వా, ఆకు పకోడి, సగ్గుబియ్యం వడలు వంటి రకాలతో పాటు వివిధ పండ్లు, పొడులు, అప్పడాలు, వడియాలు, బిర్యానీలు, పచ్చళ్లు, వేపుళ్లు, పప్పు కూరలు, ఆకు కూరలతో పాటు పలు రకాల ఐస్‌క్రీమ్స్ వడ్డించగా, వీటిలో ఎక్కువ శాతం ఇంటిలోనే తయారు చేయించడం విశేషం.

దేశానికే తలమానికం

ప్రభుత్వాస్పత్రుల్లో మానవ వనరుల అందుబాటులో మనమే టాప్

- వైద్యులు, ఇతర సిబ్బంది కొరతకు తావులేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు
- 2019 నుంచి ఇప్పటివరకూ 47,191 పోస్టుల భర్తీ
- దేశవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో 61 శాతం స్పెషలిస్ట్ వైద్యుల కొరత
- అదే మన రాష్ట్రంలో కేవలం 5.4 శాతం మేర మాత్రమే
- ఈ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- దేశవ్యాప్తంగా గైనకాలజిస్ట్‌ల కొరత 50 శాతం ఉంటే.. ఏపీలో కేవలం 1.4 శాతమే



హైదరాబాద్‌లోని నిమ్స్ తరహాలో ఉత్తరాంధ్ర ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)కు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. 450 పడకల సామర్థ్యం ఉన్న ఈ ఆస్పత్రికి గత టీడీపీ సర్కారు ఒక్క శాశ్వత పోస్టును కూడా కేటాయించలేదు. దీంతో విమ్స్‌ను మానవ వనరుల లేమి తీవ్రంగా వేధించింది. ప్రజారోగ్యంపట్ల చిత్తశుద్ధి కలిగిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక 653 వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పోస్టులను ప్రత్యేకంగా విమ్స్‌కు కేటాయించింది. ఇందులో ప్రస్తుతం 33 మంది వైద్యులు, 189 స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బంది 52, మినిస్టీరియల్ స్టాఫ్ 86, ఎంఎన్‌ఓ, ఎఫ్‌ఎన్‌ఓ, థియేటర్ అసిస్టెంట్‌లు, ఇతర సిబ్బంది 200 మంది కలిపి 560 మంది ప్రస్తుతం పనిచేస్తున్నారు. మిగిలిన పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నాయి.

సాక్షి, అమరావతి: విమ్స్ తరహాలోనే రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది లెక్క ఎక్కువైనా పర్లేదు.. తక్కువ కాకుండా ఉండేలా అన్నట్లు సీఎం జగన్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆస్పత్రుల్లో మానవ వనరుల అందుబాటు విషయంలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. సాధారణంగా ప్రభుత్వాస్పత్రులను వేధించే ప్రధాన సమస్య మానవ వనరుల కొరత. ఈ సమస్యకు చెక్‌పెట్టేలా 2019 నుంచి ఇప్పటివరకూ వైద్యశాఖలో ఏకంగా 47,191 పోస్టుల భర్తీని చేపట్టారు. అంతేకాక.. వైద్యశాఖలో ఏర్పడే ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీచేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఏడాది పొడవునా నియామకాలు చేపట్టడానికి అవకాశం కల్పించారు.

స్పెషాలిటీ వైద్యుల అందుబాటు 94.6 శాతం

నిజానికి.. దేశవ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. అయితే..

- మన రాష్ట్రంలో 94.6 శాతం మేర స్పెషాలిటీ వైద్యులు ప్రభుత్వాస్పత్రుల్లో అందుబాటులో ఉన్నారు. కేవలం 5.4 శాతం పోస్టులు మాత్రమే

మిగతా 2వ పేజీలో ▶



ఉత్సాహంగా జల్లికట్టు

తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని అనుప్పల్లిలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం నిర్వహించిన జల్లికట్టు పోటీలు ఉత్సాహంగా సాగాయి. కోడె గిత్తల కొమ్ములకు కట్టిన బహుమతులను సొంతం చేసుకోవడానికి యువకులు పోటీ పడ్డారు.

- రామచంద్రాపురం(తిరుపతి జిల్లా)



అరిటాకంత ఆనందం!

సాధారణంగా ఒక అరిటాకులో ఒకరు భోజనం చేస్తారు. మరీ పెద్ద ఆకు అయితే ఇద్దరు తింటారు. ఈ ఫొటోలో కనిపిస్తున్నవారు మాత్రం ఒక్కొక్క ఆకులో ముగ్గురు చొప్పున పది అరిటాకుల్లో సామూహికంగా భోజనం చేశారు. అన్నమయ్య జిల్లా చిట్వేలిలో డాక్టర్ దొండ్లవాగు చంద్రశేఖర్ కుటుంబానికి చెందిన 35 మంది పండుగ సందర్భంగా శనివారం కలుసుకున్నారు. దీన్ని మరపురాని కలయికగా మార్చుకోవాలని భావించారు. వెంటనే అరటితోటలో ఏపుగా పెరిగిన అరిటాకులను తీసుకొచ్చారు. పండుగ భోజనం వడ్డించుకున్నారు. ఆనందాలు పంచుకుంటూ ఆహ్లాదంగా సహపంక్తి భోజనాలు చేశారు.

ఏపీ సీయూలో అడ్మిషన్లకు నోటిఫికేషన్

అనంతపురం: సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఏపీ (ఏపీ సీయూ) 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించి సర్టిఫికెట్, డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంగ్లిష్ కమ్యూనికేషన్‌లో సర్టిఫికెట్ కోర్సు (50 సీట్లు), డిప్లొమో కోర్సు (50 సీట్లు), మొబైల్ జర్నలిజంలో సర్టిఫికెట్ కోర్సు (50 సీట్లు), డిజిటల్ జర్నలిజంలో డిప్లొమో కోర్సు (50 సీట్లు) అందుబాటులో ఉన్నాయని వీసీ ప్రొఫెసర్ ఎస్.ఎం.కోరి తెలిపారు. సర్టిఫికెట్ కోర్సు కాల వ్యవధి ఆరు నెలలు, డిప్లొమో కోర్సు కాల వ్యవధి ఏడాది ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిజం కోర్సులో అడ్మిషన్ పొందడానికి ప్రెస్, మీడియా వర్కింగ్ ప్రొఫెషనల్స్ మాత్రమే అర్హులని, ఇప్పటికే సెంట్రల్ వర్సిటీలో చదువుతున్న విద్యార్థులు సర్టిఫికెట్, డిప్లొమో కోర్సులను అదనంగా ఏకకాలంలో అభ్యసించవచ్చునని తెలిపారు. సెంట్రల్ వర్సిటీ విద్యార్థులకు 50 శాతం ఫీజు మినహాయింపు ఉంటుందని, మొబైల్ జర్నలిజం సర్టిఫికెట్ కోర్సుకు రూ.15 వేలు, డిజిటల్ జర్నలిజం డిప్లొమో కోర్సు ఫీజు రూ.30 వేలుగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. జనవరి నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, పూర్తి వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు.

జేఎన్‌టీయూ(ఏ)కి ఈఏపీసెట్ నిర్వహణ

అనంతపురం: రాష్ట్రంలో ఏపీ ఈఏపీసెట్(ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)–2023 నిర్వహణ బాధ్యతలు వరుసగా రెండోసారి జేఎన్‌టీయూ(ఏ)కే దక్కాయి. ఈఏపీసెట్ రాష్ట్ర కన్వీనర్ బాధ్యతలను ప్రొఫెసర్ బి.శోభాబిందుకు అప్పగించారు. సెట్ చైర్మన్‌గా జేఎన్‌టీయూ(ఏ) వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన వ్యవహరించనున్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన శోభాబిందు తొలి మహిళా కన్వీనర్‌గా గుర్తింపు దక్కించుకున్నారు. ఈఏపీసెట్‌కు గతేడాది 3,01,000 దరఖాస్తులు వచ్చాయి. ఈ ఏడాది దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఇక ఎంసీఏ, ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీ ఐసెట్–2023 నిర్వహణ బాధ్యతలు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి దక్కాయి. తొలిసారి ఎస్కేయూకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఐసెట్ చైర్మన్‌గా ఎస్కేయూ వీసీ ప్రొఫెసర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి వ్యవహరించనున్నారు. ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ పి.మురళీకృష్ణను నియమించారు.



కుప్పంలోనూ టీడీపీ జెండా

పీకేయడం ఖాయం



- ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలిచే జీవోను కాలుస్తారా?
- ప్రజల ప్రాణాలంటే లెక్కలేదా?
- 2019 నుంచే రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి
- సంక్షేమం, అభివృద్ధిని చూసి బాబు ఓర్వలేకుండా ఉన్నారు
- టీడీపీ గూండాలు గొడవలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా?
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ధ్వజం

- వివరాలు 2లో

మండలానికో డీసీసీబీ శాఖ

- మూడేళ్లలో 30 కొత్త బ్రాంచ్‌లు
- కొత్తగా మరో 160 బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు
- 12 బ్రాంచ్‌లకు అనుమతులు
- ఉగాది కల్లా కనీసం వంద మండలాల్లో కొత్త బ్రాంచ్‌లు
- సహకార బ్యాంకుల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం



సాక్షి, అమరావతి: గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సహకార బ్యాంకింగ్ రంగంలో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్న ఏపీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) సేవలను మరింత విస్తరిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు మారుమూల గ్రామాల ప్రజల ఆర్థిక స్థితిగతులను కూడా మెరుగుపరిచే లక్ష్యంతో మండలానికో సహకార బ్యాంకు ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం సంకల్పించింది. గత మూడేళ్లలో రాష్ట్రంలో కొత్తగా 30 బ్రాంచ్‌లు ఏర్పాటు చేశారు. 332 మండలాల్లో బ్రాంచ్‌లేవని గుర్తించారు. ఈ మండలాల్లోనూ బ్రాంచ్‌ల ఏర్పాటుకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)ల నుంచి ఆప్కాబ్

మిగతా 2వ పేజీలో ▶

విశాఖలో.. భద్రతకు భరోసా

- మహిళ, బాలలు, రోడ్, సైబర్ సేఫ్టీపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి
- సీసీటీవీ, సైబర్ ల్యాబ్ వంటి ఆధునిక రక్షణ వసతులు ఏర్పాటు
- విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్‌సీ) ఏర్పాటుకు సీపీ శ్రీకాంత్ చొరవ

2లో





సైకత శిల్పం.. పల్లె పడుచు రూపం



సనత్‌కుమార్

చిల్లకూరు(తిరుపతి జిల్లా): తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలోని ఏరూరు గ్రామానికి చెందిన సైకత శిల్పకారుడు మంచాల సనత్‌కుమార్ తీగపాళెం సమీపంలోని సముద్ర తీరాన శనివారం పల్లె పడుచు సైకత శిల్పం రూపొందించాడు. సంక్రాంతి వేళ ఓ యువతి ఇంటి ముంగిట రంగవల్లులను తీర్చిదిద్దుతున్నట్లుగా ఉన్న శిల్పం అందర్నీ ఆకట్టుకుంటుంది.

సౌండ్ లేకుండా.. సరికొత్తగా

- పవన విద్యుత్ ఉత్పత్తికి కొత్త మార్గం
- తెరపైకి 'రూఫ్‌టాప్ విండ్ టెక్నాలజీ'
- సోలార్ ప్యానల్స్ కంటే 50 శాతం ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి
- ఇంటిపై కదిలే యంత్రాలు ఉండవ్..
- శబ్ద కాలుష్యానికి ఆస్కారం లేకుండానే 'విద్యుత్'
- తక్కువ ఖర్చుతో సులభంగా ఏర్పాటు చేసుకోవచ్చు



సాక్షి, అమరావతి: విద్యుత్ ఉత్పత్తికి కాదేదీ అనర్హం అంటున్నారు శాస్త్రవేత్తలు. ఇప్పటికే రకరకాల మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తి చేసిన శాస్త్రవేత్తలు.. తాజాగా 'రూఫ్‌టాప్ విండ్ ఎనర్జీ'ని కనుగొన్నారు. ఈ కొత్త టెక్నాలజీతో పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి రంగం కొత్తపుంతలు తొక్కనుంది. శిలాజ ఇంధనాల వినియోగం లేని భవిష్యత్ కోసం, కర్బన ఉద్గారాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడటం కోసం ఈ సరికొత్త సాంకేతికత సహాయపడుతుందని శాస్త్రవేత్తలు, నిపుణులు చెబుతున్నారు. అనేక ఏళ్లుగా బొగ్గుతో విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో 2070 నాటికి మన దేశంలో కర్బన ఉద్గారాల తీవ్రతను జీరో స్థాయికి తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందుకోసం బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి రంగాల స్థానంలో పవన, సౌర వంటి పునరుత్పాదక వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించాయి. దానికి తగ్గట్టే సోలార్ ప్యానళ్ల ధరలో స్థిరమైన తగ్గుదల వల్ల.. రూఫ్‌టాప్ సోలార్ పవర్ ఇన్‌స్టలేషన్‌లు పెరిగాయి. కానీ సూర్యుడు రోజులో కొంత సమయం తప్ప కనిపించడు. సూర్య ప్రకాశ సమయంలో ఉత్పత్తి అయిన విద్యుత్‌ను నిల్వ చేయాలంటే బ్యాటరీలకు చాలా ఖర్చు చేయాలి. కొన్ని భవనాలపై ఎండ సరిగ్గా పడదు. వాటిపై సోలార్ రూఫ్ టాప్ పెట్టలేరు. ఇలాంటి పరిస్థితుల వల్ల సౌరశక్తితో నడిచే భవనాలు.. రాత్రి వేళ గ్రిడ్ నుంచి విద్యుత్‌ను తీసుకుంటున్నాయి. ఫలితంగా శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని కొనసాగించాల్సి వస్తోంది. భవిష్యత్‌లో ఈ సమస్యకు 'రూఫ్‌టాప్ విండ్ ఎనర్జీ' సాంకేతికత పరిష్కారం చూపించనుంది. యూనివర్సిటీ ఆఫ్ హ్యూస్టన్ స్పిన్ ఆఫ్ ఏరోమైన్ టెక్నాలజీస్.. రూఫ్‌టాప్ విండ్ ఎనర్జీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది.

తక్కువ ఖర్చు.. తక్కువ స్థలంలో



ఇది పవన విద్యుత్‌కు సంబంధించిన సంప్రదాయ టర్బైన్ లాగా ఉండదు. ఇది ఎయిర్‌ఫాయిల్‌లతో చుట్టిన ట్యాంక్ లాంటి సిలిండర్‌లా ఉంటుంది. గాలి ఆ ఎయిర్ ఫాయిల్‌లను తాకినప్పుడు.. సిలిండర్ కింద అంతర్గత ప్రొపెల్లర్ ద్వారా భవనాన్ని తాకిన గాలిని పీల్చుకునే ప్రతికూల పీడనాన్ని సృష్టించడం ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. సాధారణ టర్బైన్ కంటే చిన్నగా ఉండే ఈ విండ్ టర్బైన్ గంటకు 5 మైళ్ల కంటే తక్కువ గాలి వేగంతో పనిచేస్తుంది. ఈ టర్బైన్‌లు రాత్రిపూటే కాదు ఆకాశం మేఘావృతమైన పరిస్థితుల్లో కూడా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. నివాస భవనాల పైకప్పులపై చిన్న టర్బైన్లు, మైదానాలు, కొండలు, సముద్రాలపై పెద్ద టర్బైన్లు ఏర్పాటు చేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చు. ఇవి సౌర విద్యుత్ కంటే 50 శాతం ఎక్కువ శక్తిని అందిస్తాయి. అలాగే వీటి ఏర్పాటుకు సోలార్ ప్యానళ్లు తీసుకునే పైకప్పు స్థలంలో కేవలం 10 శాతం స్థలం చాలు. శబ్ద కాలుష్యం కూడా ఉండదు. దాదాపు నిశ్శబ్దంగానే పనిచేస్తాయి. సోలార్ రూఫ్ టాప్ కంటే తక్కువ ఖర్చులోనే దీనిని ఏర్పాటు చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ఏడాదిలోనే ఈ కొత్త విద్యుత్ సాంకేతికతను మార్కెట్‌లోకి తీసుకురానున్నారు. అందుకు అనుగుణంగా పలు దేశాల్లో పరికరాల ఉత్పత్తి కూడా జరుగుతోంది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించిన ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను

క్రిస్టియన్/కుల, కట్న ప్రసక్తి లేదు/2వ పెళ్లి/ M.Tech, Ph.D/Asst.ప్రొఫెసర్/1 లక్ష PM / 5'10"ఎత్తు/30 సం॥ల పిల్లలు లేని వరునికి వధువు కావలెను. కుల, కట్న ప్రసక్తి లేదు. Ph: 9963757612 [HA-13171]

క్రిస్టియన్/డైవర్సీ/కులపట్టింపు లేదు/ B.Tech/Govt.ఇంజనీర్/60,000/-PM/ 5'8" ఎత్తు/40 సం॥ల పిల్లలులేని వరునికి వధువు కావలెను. Ph: 8374801504 [HA-13171]

రెడ్డి/27/5'9"/BBA, Business 3 Cr P/A, 500 Cr & 30/5'10"/B.Tech-Business 6 Cr Property, Cont : P.P.Reddy. 8332855246 [H-792907]

రెడ్డి/28/5'10"/B.Tech ONGC Officer & 29/5'10"/B.Tech-Govt AEE. Cont: P.P.Reddy. 8332855246 [H-792907]

బ్రాహ్మణ/40yrs/5'5"/M.Sc., B.Ed/ Pvt Job/Any Cast/వెల్ సెటిల్డ్ అయిన వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 85004 27582 [H-792575]

హిందూ/ విడోయర్/52y/ సొంతవ్యాపారం 10 లక్షలు (PM) ఆర్థికంగా స్థిర పడిన వరునికి 1వ, 2వ వధువు కావలెను (కుల, కట్న ప్రసక్తి లేదు పిల్లలున్న OK) డైరెక్ట్ సంప్ర॥ Ph: 9989386365 [H-792955]

రెడ్డి/35/M.Tech/SWE/20 LPA/బెంగుళూరులో ఉద్యోగం చేయు వరునికి సివిల్స్/డాక్టర్/SWE వధువు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్ కాంటాక్ట్ సెల్: 9951685915. [J-1157569]

Reddy/Gr MBBS-Residency 32/ 5'10"/USA & 26/5'9"/B.Tech/ MS USA, 30Cr. Cont : P.P.Reddy. 8332855246 [H-792907]

Political- Software-Business man, 56, OC wants tall Business Life Partner Lady, 6360474663, Widow Ok. [HA-46751]

Vice President & MD Software Company USA MS $220K Khamma 27 Years. 5'10" Needs Suitable Bride. Cont:9444817468 [NA-21595]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/MBA/UK/Business-Hyd/ Handsome Boy/1994 /5'11" / 250Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/Business/B.Tech/MBA/Very Handsome Boy/1995/6'Feet/ 100Cr /3L/M/Rental income/Hyd. * Cont: K.C. Reddy Ph: 9849321309/9347807015

Reddy/ Business/B.Tech/1990/6'/ 1000Cr/Handsome Boy.* Cont : K.C. Reddy-Mar-Bureau-B.Hills-Hyd. Ph:9849321309/9347807015

Reddy/MBBS/MD / 1995/5'10" /300Cr.* 1994/5'9"/ 50Cr. *1994/5'9"/ 75Cr. * USA Doct - 1989/5'9". *1992/5'11". * 1988/6'.* Cont:K.C. Reddy- Hyd. Ph:9849321309

Reddy/B.Tech/IIT/MS/USA/230K/ Rich Family/1994/5'7"/ *IIT/Job India/ 1992/5'9"/25L/yr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9347807015

Reddy/Business / Good Industry/ B.Tech /1997/5'11"/Very Handsome Boy/ 75Cr * Cont : K.C. Reddy- Hyd. Ph: 9849321309 /9347807015

Reddy/USA-Citizen/BS/Business/Own Company / 1995 / 5'10" /Very Handsome Boy/70Cr/200K. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/Divorcee/B.Tech/MBA/Job & Business / Fair / 1994 / 5'10"/200Cr. * Cont : K.C. Reddy - B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Now in Hyd/B.Tech/MS/H1/ USA/1991/5'11" /140K /200Cr. *1989/ 5'7"/100K/100Cr.*Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/MS/Job-Hyd-24L /Yr/100Cr/Father-Burocrat. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

వరుడు కావలెను

Reddy/(CAT HOLIC) B.Tech/MS/ Business/Hyd/Beautiful/1993/5'3"/100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr. Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/B.Tech/ MS/ USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1996/5'9"/100Cr. *1990/ 5'8" /160K/100Cr. *1996/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ B.Tech / 1994 / 5'6"/ 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Divorcee/BDS-Doc / USA/ 1995 / 5'5" / 8Cr/Needs USA alliance & Well Settled. * Cont : K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/BE/(NIT)/MBA/Most Beautiful /1996/5'9"/10Cr.* Need Good Alliance India or Abroad. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/Most Beautiful/Rich. *LLM/1995/5'3"/150Cr.*MS/1996/5'9"/ 100 Cr. *BBA/1997/5'4"/100Cr. *1994/ 5'6"/ 100Cr. *1995/5'8"/100Cr * 9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995 / 5'2"/ 50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309

[D-429]

2nd Marriage/ Sunni Muslim/39' 5'8"/Andhra (Vijayawada) 93K P/M, Working in Hyd, No Children, Looking for marriage Proposal Send Bio-Data at Photo to marriage_heaven@hotmail.com [H-792955]

★★

కమ్మ / 39Y/5'.9" / MCA / బిజినెస్ చేయు వరుడుకి 1వ, 2వ, విడో వధువు కావలెను. పిల్లలు ఉన్న ఓకే. సంప్రదించండి సెల్: 96522 48330. [T-1916]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 29, 6' 2", Sr Engineer, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 29, 5' 6", Engineer, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BBA, 28, 5'8", 80 Crores, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 11", Engineer, 15 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, 25, 5' 6", 64 L P/A, 10 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 26, 5' 3", SWE, 6 L P/A, 2 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (ISB), 26, 5' 4", 10 Crores, Hyderabad, Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, BE, MS, 28, 5' 4", Team Leader, 135 K, H1, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Bengaluru, BE, 30, 5' 8", Business, 30 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE BITS, 28, 5' 5", 30 L P/A, 20 Crores, Bengaluru. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 5' 10", PG Doctor, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి DivorceBusiness, MBBS, MS, 36, 6", 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 27, 5' 3", 50 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 28, 5' 9", Doctor, Hyderabad, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, Bengaluru, BE, 29, 5' 2", SWE, 9 L P/A, 2 Cr. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 30, 5' 4", SWE, 11 L P/A, 5 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

క్రిస్టియన్ మాల/MCA/ 32Y, IT ఉద్యోగి, 2లక్షలు-pm, హైట్:5.7/వరుడుకి వధువు కావాలి / నెల్లూరు ఫ్యామిలీ ప్రిఫర్డ్ / నోబ్రోకర్లు, డైరెక్ట్ : 90663 66214. [N-5254]

కమ్మ : 39Y వామనచాయ లేటు మ్యారేజ్ 4 కోట్లు ఆస్తి, బిజినెస్ 5'7" వరునకు అర్జంట్‌గా 1వ లేక 2వ కమ్మ వధువు కావలెను. అర్జంట్ డైరెక్ట్ © 93463 54797 [O-786953]

రెడ్డి/ 36, Fair / 5.4 / B.Tech/ Software Employee/ 18 LPA / 1.40 P.M./ Any 1st / 2nd Fair అందమైన అమ్మాయి కావలెను. డైరెక్ట్‌గా సంప్ర: 90597 78982 [L-793250]

SC మాల II nd 50 సం॥ టీచర్‌కు సాంప్రదాయ కుటుంబం నుండి తగిన వధువు తోడు కావలెను (No brokers) డైరెక్ట్ : 95811 85079 [V- 1142672]

వరుడు కావలెను

రెడ్డి/49y / విడో / 5'3"/ Fair / ఫ్యామిలీ పెన్షనర్/G+1 House/4 ఎకరాల పంట పొలం/సొంత ఇల్లు గల వధువుకు మధ్య తరగతి వరుడు కావలెను. Ph: 9059150892 [H-793254]

కమ్మ/విడో / 50y / Govt.Job / Doctor Own Hospital & Medical Shop/ 14Acres Land/32 Lac Income/కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 7416718458 [H-793254]

నాయుడు/55y/విడో/5'4"/Govt. Teacher / 60,000PM/ 2 సొంత ఇల్లు/ ట్యూషన్స్/ 50K PM పిల్లలులేని ఒంటరి వధువుకి వరుడు కావలెను. Ph : 8106358849 [H-793254]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు, A : 30. Q: డిగ్రీ, బిజినెస్‌లు గల అందమైన వధువుకు వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర: 9100717575 [HA-13171]

SC మాదిగ/B.Tech/C.Govt.బ్యాంక్ క్లర్క్/SBI/5'4" ఎత్తు/28 సం॥ల అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 7032058965 [HA-13171]

రెడ్డి/విడో, 45 సం॥, 5'6", హైదరాబాద్, సొంత ఇల్లు, రెంట్స్, పొలాలు, కోట్ల ఆస్తి గల అందమైన రెడ్డి ఒంటరి వధువుకు వరుడు కావలెను. వాట్సాప్: 9030129988 [HA-13171]

SC/35yrs/5'4"/M.A., B.Ed/ కలర్/ Fair/Pvt Job/Any Cast / అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 85004 27582 [H-792575]

బ్రాహ్మణ/33Yrs/5'2"/ఇంటర్/29Yrs/ 5'4"/డిగ్రీ అందమైన వధువులకు వరులు కావలెను /రిజిస్టర్/Pvt, Govt. జాబ్ & పురోహితం అయినా OK. Ph: 6301953980 [H-792575]

2వ పెళ్లి/కుల పట్టింపు లేదు/40yrs/M.Sc, B.Ed/Govt.టీచర్ 1 లక్ష(pm) పిల్లలు లేని తెల్లని అందమైన వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను+పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7396213324 [H-792575]

రెడ్డి/విడో/38 సం. 5.3 ఎత్తు సొంత ఇల్లు 20 ఎకరాల పొలం స్థిరాస్తి కలిగి పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు) Send Only whatsapp 9441145961 [H-792575]

కుల పట్టింపులేదు/ 46/Widow/Dept Food at Public Distributional/97,500/- PM/ సొంతఇల్లు /39 ఎ॥ పొలాలు కోట్ల ప్రాపర్టీస్ గల వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. Ph: 9121040805 [H-792955]

మాల/26/5'4"/B.Tech IIT/ MBA IIM 30 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను No Brokers. Ph: 9493285326 [H-792955]

రెడ్డి/రెండవ పెళ్ళి/ * Bride 26 / 5'3"/ M.Tech & 27/5'3"/MS USA & MBBS Govt. Dr/32/5'3"/V.Fair. Cont: P.P.Reddy. 8332855246 [H-792907]

రెడ్డి/Bride 26/5'6"/B.Tech/MS USA-200Cr & 27/5'5"/B.Tech/ MS/ Australia & 22/5'4"/B.Com. Cont: P.P.Reddy. 8332855246 [H-792907]

బ్రాహ్మణ/30/5'2"/B.Com. & 34/5'2"/ ఇంటర్. *35/5'3"/B.Tech *36/5'4"/ఇంటర్. *38/ 5'4"/డిగ్రీ వధువులకు జాబ్/బిజినెస్/పురోహితం వరులు కావలెను. వాట్సాప్: 7893005879 [HA-13161]

వేదికలు

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-792955]

క్రైస్తవ వివాహ వేదిక: www.indiachristian matrimony.com 10,000 మంది ప్రొఫైల్స్ అందుబాటులో కలవు 29.01.2023 2 pm-6 pm మహబూబ్ నగర్- హైదరాబాద్. Ph: 8885073555, 8885410555 [H-793254]

గౌడ, ఈడిగ, శెట్టిబలిజ, యాత, శ్రీశైన మా కస్టమర్లకు శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. "శుభమస్తు" మ్యారేజ్ బ్యూరో, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S. శారదా గౌడ్. S.రామలు గౌడ్. Ph: 8790690309 [H-793254]

BRAHMIN పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

KAPU పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Nikhil. Ph: 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

KAMMA-Reddy-Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో *Shyam. Ph: 6281389448/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

MADIGA-MALA పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

CHRISTIAN పెళ్ళి సంబంధాలకై సంప్ర॥ Verified Profilesతో నమ్మకమైన సంస్థ. *Srinivas. Ph: 7032018248/ Blue Trend Matrimonial (P) Ltd. [H-13171]

గంగపుత్రుల పెళ్ళి సంబంధాలకై బెస్త, గూండ్ల, అగ్నికుల క్షత్రియ, వాడబలిజ, జాలరి & ఇతరాత్రా. శ్రీ గంగాభవాని గంగపుత్రుల వివాహ పరిచయాలు. అంబర్‌పేట్. HYD. Ph: 9000541008 [H-787366]

వాసవి విజయవాడ వారి ఆధ్వర్యంలో 26-1-23 తేది ఉ. 9గం॥లకు 62వ ఆర్యవైశ్య వధూవరుల ఉచిత వివాహ పరిచయ వేదిక మరియు మ. 2 గం॥లకు 17వ పునర్వ వివాహ పరిచయవేదిక విజయవాడ KBN కాలేజ్ లో జరుగును. వివరాలకు © 99895 00130 [B-1679]

మాల, మాదిగ : IAS, IPS, IRS, IRTS, ES, Group-I, II, Bank P.O, USA, UK, SWE, B.Tech (IIT), MBA (IIM), Govt. Officer, MBBS, MD. Cont. Cell : 73969 15712. [M-8470]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS / IPS / MBBS / MD /MCA/Abroad & Govt Job Holders సంప్ర: శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182 [H-792568]

వడ్డెర వరుడు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13158]

అబ్రాడ్ & ఇండియాలో ఉన్నవారికి డాక్టర్స్, సాఫ్ట్‌వేర్స్, బిజినెస్, గ్రూప్ 1,2 ఆఫీసర్లు వ్యక్తిగత శ్రద్ధతో తొందరగా పెళ్లి సంబంధాలు కుదుర్చబడును. పూర్ణమాత్రిమోని, తిరుపతి, 7093722724. [T-424]

★★

మాల (క్రైస్తవ, హిందూ), M.Tech, M.S., MBA, MCA, M.B.B.S. చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్ జాబ్స్ చేస్తున్న వధూవరుల కొరకు kalyanamala.org © 94405 45049 [B-1197876]

కాపు, తెలగా, తూర్పు కాపు, బలిజ, నాయుడు వధువు / వరుడుల వివాహ పరిచయ వేదిక 22/01/23, ఉ॥ 9.00 గం॥లకు, నాయుడు గ్రాండ్ హోటల్ A/C, గోపాలపట్నం, వైజాగ్. ఫోన్: 92478 80567, 83309 83711 [V- 6036]

మండలానికో డీసీసీబీ శాఖ

▶ మొదటి పేజీ తరువాయి

ప్రతిపాదనలు కోరింది. ఉగాదిలోగా కనీసం వంద మండలాల్లో కొత్త బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

మూడంచెల పద్ధతిలో ఏర్పాటైన ఆప్కాబ్‌కు రాష్ట్రంలో సొంతంగా 18 జిల్లా బ్రాంచ్‌లున్నాయి. ఆప్కాబ్‌కు అనుబంధంగా 13 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు చెందిన 418 శాఖల ద్వారా సేవలందిస్తోంది. డీసీసీబీల పరిధిలో 1997 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు (పీఏసీఎస్) ఉన్నాయి. ఆప్కాబ్ పరిధిలో కొత్తగా ఆరు శాఖల ఏర్పాటు చేయనున్నారు. కొత్త బ్రాంచ్‌ల ప్రతిపాదనల కోసం ఆప్కాబ్ రాసిన లేఖకు స్పందించిన డీసీసీబీలు ఇప్పటివరకు 154 బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు పంపాయి. అత్యధికంగా వైఎస్సార్ డీసీసీబీ పరిధిలో 34, గుంటూరులో 25, ప్రకాశంలో 20, ఏలూరులో 19, విజయనగరంలో 16, నెల్లూరులో 14, విశాఖపట్నంలో 13, చిత్తూరులో 10, కర్నూలులో 3 బ్రాంచ్‌లకు ప్రతిపాదనలు వచ్చాయి. ఆప్కాబ్ శాఖలతో కలిపి మొత్తం 160 శాఖల ప్రతిపాదనలు అధికారులు నాబార్డుకు పంపారు. నాబార్డు నుంచి ఆర్బీఐకి పంపుతున్నారు. ఆర్బీఐ అనుమతించి లభించిన వెంటనే శాఖల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటారు. ఆప్కాబ్ ఏర్పాటు చేసే 6 శాఖలకు, విజయనగరం డీసీసీబీ పరిధిలో ఏర్పాటు చేసే 6 శాఖలకు ఆర్‌బీఐ నుంచి అనుమతులు వచ్చాయి. సంక్రాంతి తర్వాత వీటిని ఏర్పాటు చేయనున్నారు. మిగతా 148 ప్రతిపాదనల్లో 128 నాబార్డు వద్ద, 20 ఆర్‌బీఐ పరిశీలనలో ఉన్నాయి.

ఆర్‌బీఐ అనుమతి తప్పనిసరి

ఇప్పటివరకు కొత్త బ్రాంచ్‌ల ఏర్పాటుకు వార్షిక ప్లాన్, బ్రాంచ్ వయబిలిటీ రిపోర్టులతో డీసీసీబీ పాలక వర్గం సిఫార్సుతో ఆప్కాబ్‌కు పంపాలి. అక్కడి నుంచి నాబార్డుకు, ఆపై కమిషనర్ ఫర్ కోఆపరేటివ్ అండ్ రిజిస్ట్రార్ ఫర్ కోఆపరేటివ్ సొసైటీ (సీసీ అండ్ ఆర్‌సీ)కి పంపిస్తారు. సీసీ అండ్ ఆర్‌సీ అనుమతిస్తే కొత్త బ్రాంచ్‌లు ఏర్పడినట్టే. ఇటీవల బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్టు (బీఆర్)లో తెచ్చిన సవరణ ప్రకారం ప్రభుత్వ, సహకార బ్యాంకుల కొత్త శాఖలకు విధిగా ఆర్‌బీఐ అనుమతి తీసుకోవాలి.

బ్యాంక్ లేని మండలం ఉండదు

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలానికో బ్రాంచ్ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 30 బ్రాంచ్‌లు ఏర్పాటు చేశాం. 160 మండలాల్లో కొత్త బ్రాంచ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. 12 బ్రాంచ్‌లకు అనుమతులొచ్చాయి. మిగిలిన మండలాల్లో కూడా అనుమతులు రాగానే బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తాం. వచ్చే రెండేళ్లలో బ్రాంచ్ లేని మండలం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన.

– వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

కుప్పంలోనూ టీడీపీ జెండా పీకేయడం ఖాయం

సదుం (చిత్తూరు జిల్లా): వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో కూడా టీడీపీ జెండా పీకేయటం ఖాయమని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. సంక్రాంతి పండుగ నాడు కూడా చంద్రబాబు నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గోదావరి పుష్కరాల్లో షూటింగ్ కోసం 29 మందిని, మొన్న కందుకూరులో 8 మందిని, గుంటూరులో ముగ్గురిని పొట్టన పెట్టుకొని మళ్లీ వారిపైనే బాబు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రోడ్ల మీద, ఇరుకు సందుల్లో సభలు పెట్టి జనాన్ని చంపుతుంటే.. జీవో నంబర్ 1ను తెచ్చామని, ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉండే జీవోను భోగి మంటల్లో కాలుస్తారా..? ప్రజల ప్రాణాలంటే మీకు లెక్కలేదా అంటూ ధ్వజమెత్తారు. కాల్చాల్సింది జీవోని కాదని, బాబు బుద్ధిని అని చెప్పారు. శనివారం సదుం మండలం యర్రాతివారిపల్లెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు క్యారెక్టర్ లేని వ్యక్తి అని ధ్వజమెత్తారు. గతంలో వైఎస్ రాజశేఖర రెడ్డి పైన, ఇప్పుడు జగన్‌మోహన్ రెడ్డి పైన, మంత్రుల పైన ఏడుస్తున్నారని అన్నారు. చిత్తూరు జిల్లాలో ఎప్పుడూ మెజార్టీ సాధించలేకపోవడం, అధికారం పోయిందనే బాబు ఏడుపుకి కారణమన్నారు. 2024 తర్వాత రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని చంద్రబాబు అంటున్నారని, ఆయనకు అల్జీమర్స్ వ్యాధి ఎక్కువ అవ్వడం వల్ల మధ్యలో 2019 సంగతి మర్చిపోయారని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ సీఎం అయినప్పటి నుంచే రాష్ట్రానికి మంచి రోజులు మొదలయ్యాయని, చంద్రబాబు పీడ రాష్ట్రానికి వదిలిందని తెలిపారు. దేశచరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని స్పష్టం చేశారు. వాటిని చూసి చంద్రబాబు ఓర్వలేకుండా ఉన్నారని చెప్పారు. పుంగనూరులో టీడీపీ రౌడీలు, గూండాలు గొడవలు చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా, కేసులు పెట్టకూడదా అని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో తమ మీద అక్రమంగా కేసులు పెట్టి, ఎంపీ మిథున్ రెడ్డిని జైలులో కూడా పెట్టించారని, పుంగనూరులో అభివృద్ధిని అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. అప్పుడు కూడా బాబు ఏడవాల్సిందేనని అన్నారు. హత్యా రాజకీయాలు మొదలు పెట్టింది చంద్రబాబేనని గుర్తుచేశారు. కాపు నాయకుడు వంగవీటి మోహన్ రంగాని, పింగళి దశరథరామ్‌ని హత్య చేయించింది ఎవరు అని బాబును ప్రశ్నించారు.

విశాఖలో.. భద్రతకు భరోసా

దొండపర్తి (విశాఖ దక్షిణ): నేర నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు భరోసా కల్పించేలా విశాఖను సురక్షిత నగరంగా తీర్చిదిద్దనున్నారు. ఇందుకోసం నగర పోలీస్ శాఖ కసరత్తు చేస్తోంది. ప్రత్యేకంగా సొసైటీ ఫర్ విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్(వీసీఎస్‌సీ) ఏర్పాటుకు నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్.శ్రీకాంత్ సంసిద్ధులయ్యారు. ఇందుకోసం పరిశ్రమలు, ఐటీ, హెల్త్‌కేర్, ఫార్మా, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ వంటి పలు రంగాలకు చెందిన ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రశాంత విశాఖకు చేపట్టాల్సిన చర్యలపై చర్చిస్తున్నారు.

కాస్మోపాలిటన్ సిటీగా..

విశాఖ పారిశ్రామిక, ఐటీ, పర్యాటక ఇలా అన్ని రంగాల్లో విశేషాభివృద్ధి దిశగా పయనిస్తోంది. దేశ విదేశాల నుంచి పెద్ద ఎత్తున పరిశ్రమలు నగరానికి తరలివస్తున్నాయి. అలాగే విశాఖ అందాలను తిలకించేందుకు విదేశీ పర్యాటకులు సైతం ఆసక్తి చూపిస్తున్నారు. అన్ని రంగాల్లో దూసుకుపోతున్న విశాఖ కాస్మోపాలిటన్ సిటీగా రూపాంతరం చెందుతోంది. సిటీ ఆఫ్ డెస్టినీగా పేరుపొందిన విశాఖను ప్రశాంత నగరంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.

కొత్తగా వీసీఎస్‌సీ ఏర్పాటుకు చర్యలు

నగరంలో నేర నియంత్రణ కోసం ఇప్పటికే ప్రధాన జంక్షన్లు, ప్రాంతాల్లోనే కాకుండా కాలనీల్లోనూ పోలీస్ శాఖతో పాటు జీవీఎంసీ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాయి. అయితే నగర పరిధి విస్తరిస్తుండడం, కొత్తగా పరిశ్రమలు ఏర్పాటవుతుండడం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖకు వస్తుండడంతో మరింత భద్రతా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పోలీస్ శాఖ గుర్తించింది. దీనికి అనుగుణంగా నిఘా వ్యవస్థను మరింత విస్తృతం చేయాలని నిర్ణయించింది. దీనికి పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, ప్రజల నుంచి సహాయ సహకారాలు అవసరమన్న విషయాన్ని అన్ని వర్గాల వారికి అవగాహన కలిగిస్తున్నారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ముఖ్యంగా మహిళలు, పిల్లల భద్రత, రోడ్ సేఫ్టీ, సైబర్ సేఫ్టీ, క్రైం మానిటరింగ్ వంటి రక్షణ చర్యలను మరింత పకడ్బందీగా అమలయ్యే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ నిర్ణయించారు. ఇందుకోసం సీసీటీవీ, సైబర్ ల్యాబ్ వంటి సాంకేతికతను పెంపొందించేందుకు సొసైటీ ఫర్ విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వీసీఎస్‌సీ) ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.

సాంకేతికతతో నేరాలకు అడ్డుకట్ట



అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరుచుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ చేపట్టాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నాం. సొసైటీ ఫర్ విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి.. అందులో అందరి భాగస్వామ్యం అవసరమన్న విషయాన్ని తెలియజేస్తున్నాం.

–సీహెచ్.శ్రీకాంత్, విశాఖ పోలీస్ కమిషనర్

దేశానికే తలమానికం

▶ మొదటి పేజీ తరువాయి

ఖాళీగా ఉండగా భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

- ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా స్పెషలిస్ట్ వైద్యులను ఓసారి పరిశీలిస్తే.. ప్రభుత్వాస్పత్రుల్లో 39 శాతం మేర మాత్రమే ఉంటోంది. 61 శాతం మేర స్పెషలిస్ట్ వైద్య పోస్టులు ఖాళీగా ఉంటున్నాయి.
- అదే విధంగా గైనకాలజీ పోస్టులు దేశవ్యాప్తంగా 50 శాతం మేర ఖాళీగా ఉండగా మన రాష్ట్రంలో కేవలం 1.4 శాతం మేర మాత్రమే కొరత ఉంది.
- ఇక స్టాఫ్ నర్సులు దేశవ్యాప్తంగా 27 శాతం మేర కొరత ఉంటే, మన దగ్గర ఏమాత్రం కొరతలేదు.

డీఎంఈలో 12, ఏపీవీవీపీలో 9

డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ), ఆంధ్రప్రదేశ్ వైద్య విజ్ఞాన పరిషత్ (ఏపీవీవీపీ) ఆస్పత్రుల్లో స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ వైద్య పోస్టుల భర్తీకి 2019 నుంచి ఇప్పటికి వరుసగా నోటిఫికేషన్లు జారీచేశారు. డీఎంఈలో 12 నోటిఫికేషన్ల ద్వారా 1,445 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేశారు. అదేవిధంగా ఏపీవీవీపీ పరిధిలో 9 నోటిఫికేషన్ల ద్వారా 1,471 వైద్య పోస్టులను నింపారు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడానికి ముందు 1,250కు పైగా వైద్య పోస్టులు ఒక్క ఏపీవీవీపీ ఆస్పత్రుల్లోనే ఖాళీగా ఉన్నాయి. వీటికి స్టాఫ్ నర్సు, పారామెడికల్, ఇతర సిబ్బంది పోస్టులు అదనం. ఇలాంటి పరిస్థితుల్లో తొమ్మిది నోటిఫికేషన్లు ఇవ్వడం ద్వారా 277 గైనిక్, 234 మత్తు, 146 పీడియాట్రిషియన్, 168 మంది జనరల్ సర్జన్, 55 ఆర్థో, 78 ఆప్తమాలజీ వంటి స్పెషాలిటీల్లో, మిగిలిన పోస్టులు ఇతర స్పెషాలిటీల్లో భర్తీచేశారు.



స్పెషలిస్టుల కోసం ప్రత్యేక చర్యలు..

ఇక గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్పత్రుల్లో పనిచేయడానికి స్పెషాలిటీ వైద్యులు ముందుకు రాకపోతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ.రెండు లక్షలు, గిరిజన ప్రాంతాల్లో రూ.2.5 లక్షల చొప్పున వేతనాలిచ్చి వైద్యుల నియామకం చేపట్టింది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వైద్యులు ముందుకు రాకపోతుండటంతో ఈ వేతనాలతో పాటు, అదనంగా అలవెన్స్‌లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలో 68 మంది వైద్యులు తమకు ఎంత వేతనం కావాలో తెలియజేస్తూ బిడ్డింగ్‌లు దాఖలు చేశారు. వీటిని పరిశీలించి సంక్రాంతి అనంతరం అధికారులు ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

చాలా ఏళ్ల తర్వాత..

ప్రభుత్వం చూపిన చొరవతో గత కొన్నేళ్లుగా స్పెషలిస్ట్ వైద్యులు లేని మారుమూల, గిరిజన ఆస్పత్రుల్లో ప్రస్తుతం స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి వచ్చారు. ఏఎస్ఆర్ జిల్లా చింతూరు ప్రభుత్వాస్పత్రికి 2015 తర్వాత మొదటిసారి ఈ ప్రభుత్వంలో గైనిక్, అనస్తీషియా వైద్యులు అందుబాటులోకి వచ్చారు. ఇదే జిల్లాల్లోని కూనవరం ఆస్పత్రిలో కూడా జనరల్ సర్జన్ వైద్యుడిని నియమించారు. ఈ రెండు ఆస్పత్రుల్లో పనిచేయడానికి ఇద్దరు పీడియాట్రిషియన్ వైద్యులు బిడ్డింగ్ వేశారు. వచ్చే వారంలో వీరి నియామకం ఖరారయ్యే అవకాశం ఉంది.


వీలైనంత త్వరగా మిగిలిన పోస్టుల భర్తీ

సీఎం జగన్ ఆదేశాల మేరకు ఆస్పత్రుల్లో అన్ని పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే మెజారిటీ శాతం పోస్టులు భర్తీచేసేశాం. స్పెషలిస్ట్, సూపర్ స్పెషలిస్ట్ వైద్యుల అందుబాటు గతంతో పోలిస్తే చాలా పెరిగింది. మానవ వనరులు పుష్కలంగా ఉండటంతో ఓపీ, ఐపీ, సర్జరీలు పెరిగాయి.

– డాక్టర్ వినోద్‌కుమార్, కమిషనర్ ఏపీవీవీపీ, డీఎంఈ

దేవుడు ఎవర్నీ బాధ పెట్టడు

- టీటీడీ ఈఓ ధర్మారెడ్డి తనయుడి సంస్మరణ సభలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



ప్రసంగిస్తున్న చాగంటి కోటేశ్వరరావు

తిరుచానూరు (తిరుపతి జిల్లా) :దేవుడు ఎవరినీ బాధపెట్టడని, అందరినీ కాపాడేందుకే అవతరించాడని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. టీటీడీ ఈఓ ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి సంస్మరణ సభ శనివారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎవరైనా తప్పులుచేస్తే భగవంతుడు శిక్షించడని, ఏదో ఒక రూపంలో సరిచేసేలా చెప్తాడన్నారు. ధర్మారెడ్డి కుమారుడు కర్మఫలం పూర్తిచేసుకుని వెళ్లాడు తప్ప ఆయన తండ్రిచేసిన తప్పులకు దేవుడు వేసిన శిక్ష అనడం మూర్ఖత్వమన్నారు. పుత్రశోకంతో బాధపడుతున్న ధర్మారెడ్డి దంపతులకు ప్రతిఒక్కరూ బాసటగా నిలవాలని ఆకాంక్షించారు. పుత్ర శోకం నుంచి తేరుకోక ముందే స్వామి చెంతకు వచ్చి భక్తులకు సేవచేయడం ధర్మారెడ్డి ఆత్మస్థైర్యానికి నిదర్శమని చెవిరెడ్డి అన్నారు.

అభాండాలు కలచివేశాయి

కర్మఫలంతో తన బిడ్డ చనిపోతే స్వామి సన్నిధిలో తప్పులు చేసినందుకు దేవుడు శిక్షవేశాడని తనపై అభాండాలు వేయడం మనస్సును కలచి వేసిందని ధర్మారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. శ్రీవారి ఆలయం నుంచి పరకామణి బయటకు మార్చాననీ, శ్రీవారికి తిరుప్పావై సేవను రద్దుచేశాననీ, తన స్వగ్రామంలో శిథిలమైన నాగులకట్ట, వేణుగోపాలస్వామి ఆలయ జీర్ణోద్ధరణ కోసం విగ్రహాలను తొలగించడంవల్ల దేవుడిలా శిక్షించారని ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఇవన్నీ ఆగమ పండితుల సలహా, పాలక మండలి ఆమోదాలతో భక్తుల సౌకర్యార్థం చేసినవే అని ఆయన స్పష్టంచేశారు. సంస్మరణ సభ సందర్భంగా పలువురు టీటీడీ ఉద్యోగులు రక్తదానం చేశారు.

సాక్షి తూర్పుగోదావరి

ఆదివారం । 15 । జనవరి । 2023



కన్నుల పండువగా గోదాదేవి కల్యాణం


కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణం కడు రమణీయంగా జరిగింది.



హంస వాహనసేవకు విరాళం

ఆలమూరు: ఆలమూరులోని అయ్యప్పస్వామి ఆలయంలో హంస వాహనసేవ నిర్వహణకు కొత్తపేట ఎమ్మెల్యే రూ.3 లక్షల విరాళాన్ని ఆలయ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షులు పి.ముకేందరస్వామి, పురోహితులు వేణుగోపాలచార్యులకు శనివారం అందజేశారు.

డెల్టాలకు నీరు విడుదల



ధవళేశ్వరం:గోదావరి డెల్టా కాలువలకు శనివారం 5,970 క్యూసెక్కులు విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 1760, మధ్య డెల్టాకు 1145, పశ్చిమ డెల్టాకు 3065 క్యూసెక్కుల నీటిని వదిలారు. బ్యారేజ్ వద్ద 7.30అడుగులకు నీటి మట్టం చేరింది.

ఆధ్యాత్మిక శోభ



రాజమహేంద్రవరం ప్రకాశంనగర్‌లో అయ్యప్ప స్వామి తిరువాభరణాలను, అమ్మవారి ఆభరణాలను శనివారం గోదావరి గట్టున ఉన్న అయ్యప్ప స్వామి ఆలయానికి తీసుకు వచ్చి అలంకరించారు. భక్తజనం నడుమ రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కుటుంబ సభ్యులు వీటిని ఊరేగింపుగా తీసుకువచ్చారు. జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరంలోని లలితానగర్‌లో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం కనులపండువగా గోదాదేవి కల్యాణం జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



భోగి సందర్భంగా రాజమహేంద్రవరంలోని ఎంపీ భరత్‌రామ్ నివాసం వద్ద శనివారం ఉదయం వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నేతలు సందడి చేశారు. దీంతో ఆ ప్రాంతంలో పండగ వాతావరణం నెలకొంది. ఎంపీతో పాటు మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

రేపటి స్పందన రద్దు

సీటీఆర్ఐ: రాజమహేంద్రవరంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించాల్సిన స్పందన కార్యక్రమం రద్దయింది. సెలవు దినం కావడంతో దీనిని డివిజన్, మండల స్థాయిలో కూడా రద్దు చేసినట్లు కలెక్టర్ డా కె. మాధవీలత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. వ్యయ ప్రయాసలకోర్చి స్పందన అర్జీదారులు కార్యాలయాలకు వద్దకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

జిల్లా అఫీషియల్ రిసీవర్‌గా వీరరాఘవులు



సీతానగరం: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా న్యాయస్థానాల అఫీషియల్ రిసీవర్‌గా అడ్వొకేట్ దాకే వీర రాఘవులు(రఘు)ను ప్రభుత్వం నియమించింది. మండలంలోని రఘుదేవపురానికి చెందిన రఘు వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ సభ్యునిగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా జడ్జి వెంకట జ్యోతిర్మయి రఘుకు శనివారం నియామక పత్రాలు అందజేశారు.

బెంగళూరులో సీఐటీయూ అఖిల భారత మహాసభలు

కాకినాడ సిటీ: సీఐటీయూ 17వ అఖిల భారత మహాసభలు బెంగళూరు నగరంలో ఐదు రోజుల పాటు జరగనున్నాయని సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి వెల్లడించారు. కచేరిపేటలోని జిల్లా సీఐటీయూ కార్యాలయం వద్ద అఖిల భారత మహాసభల పోస్టర్లను సీఐటీయూ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 18–22 తేదీల్లో జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వందలాది మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. 22న జరిగే బహిరంగ సభలో సీఐటీయూ చేపట్టబోయే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని బేబీ రాణి వివరించారు. రానున్న కాలంలో దేశంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఏర్పడతాయన్నారు.

మంద కోడిగా..

- మునుపెన్నడూ లేని రీతిలో గుండాటలపై పోలీసుల ఉక్కుపాదం
- కోడిపందేల బరులపై ప్రభావం
- కొన్నిచోట్ల తొలి రోజే బిచాణా ఎత్తేసిన నిర్వాహకులు



గోపాలపురం మండలం జగన్నాథపురంలో కోడిపందేలు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: సంక్రాంతి పండగ వేళ.. సంప్రదాయం ముసుగులో.. 'బరి' తెగించి మరీ కోడిపందేలు జోరుగా సాగడానికి కారణాన్ని పోలీసులు సరిగ్గానే గుర్తించినట్టున్నారు. మూడు రోజుల పండగల సందర్భంగా సాగే ఈ పందేల్లో.. నిర్వాహకులకు దండిగా ఆదాయం కురిపించే గుండాటలపై ఫోకస్ పెట్టారు. ఉక్కుపాదం మోపారు. దీంతో కోడిపందేల నిర్వాహకులకు ఓ మెట్టు దిగడం తప్ప నిసరైంది. ఫలితంగా గత ఏడాదితో పోలిస్తే ఈసారి కోడిపందేల జోరుకు కాస్త కళ్లెం పడింది. మూడు రోజుల ముచ్చటైన పండగలో తొలి రోజైన శనివారం.. భోగి నాడు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా కోడిపందేలు మందకొడిగానే ప్రారంభమయ్యాయి. గతంతో పోలిస్తే ఈసారి పందేలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మునుపటిలా భారీగా బరులు ఏర్పాటు చేసి, కోట్ల రూపాయల్లో పందేలు నిర్వహించిన దాఖలాలు పెద్దగా కనిపించలేదు.

గుండాటకు కళ్లెం వేయడంతో..

కోట్ల రూపాయల్లో జరిగే కోడిపందేల్లో నిర్వాహకులకు సింహభాగం గుండాటల నుంచే వచ్చేది. భారీగా ఏర్పాట్లు చేసిన బరుల్లో గుండాట కోసం ఏర్పాటు చేసే బోర్డులకు కనీసం రూ.50 లక్షల మేర ఒప్పందం కుదిరేది. కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లోని సుమారు 30 చొప్పున బరుల్లో గుండాటకు ఎక్కువగా డిమాండ్ ఉండేది. ఒక్కో జిల్లాలో గుండాట ద్వారా తక్కువగా లెక్క వేసినా రూ.15 కోట్ల వరకూ ఆదాయం వచ్చే పరిస్థితి ఉండేది. ఈవిధంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో గతంలో రూ.50 కోట్ల మేర ఒక్క గుండాట ద్వారానే ఆదాయం వచ్చే పరిస్థితి ఉండేది. అంతేకాదు.. ఈ గుండాటల వద్ద గొడవలు, ఘర్షణలు కూడా ఎక్కువగా జరుగుతూండేవి. ఫలితంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగేది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకున్న పోలీసులు ఈసారి గుండాటలపై పూర్తిస్థాయిలో ఉక్కుపాదం మోపారు. సంక్రాంతికి వారం రోజుల ముందు నుంచే దఫదఫాలుగా హెచ్చరికలు చేశారు. క్షేత్రస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి, అవగాహన కల్పించారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి, చివరకు గుండాటలను పూర్తిగా కట్టడి చేశారు. ఫలితంగా భారీగా ఆదాయం వస్తుందని ఆశపడిన కోడిపందేల నిర్వాహకులు కూడా డీలా పడ్డారు.

- కోడిపందేలకు పెట్టింది పేరైన కోనసీమ జిల్లాలో సైతం భారీ అంచనాలతో కొన్నిచోట్ల ఏర్పాటు చేసిన బరులను శనివారం సాయంత్రానికే ఎత్తేశారు.
- కోనసీమ జిల్లా అల్లవరం మండలం బోడసకుర్రులో పందెం బరులను మధ్యాహ్నం వరకూ నడిపి, సాయంత్రం 4 గంటలకు ఎత్తేశారు. మిగిలిన నాలుగు బరులపై సందిగ్ధత కొనసాగుతోంది.
- మండపేట గొల్లపుంత రోడ్డు, మారేడుబాక, ద్వారపూడి, కేశవరం గ్రామాల్లో గుండాట కోసం ఏర్పాటు చేసిన టెంట్లను డీఎస్పీ బాలచంద్రారెడ్డి, సీఐ పెద్దిరెడ్డి శివగణేష్ తొలగించేశారు. దాదాపు ఇదే పరిస్థితి మిగిలిన బరుల్లోనూ కొనసాగుతోంది.
- కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం నీలపల్లి, కాకినాడ రూరల్ వలసపాకల తదితర ప్రాంతాల్లో కోడిపందేలు జరిగాయి. వలసపాకలలో కోనసీమ జిల్లా కొమరగిరికి చెందిన పలువురు కోడిపందేలు నిర్వహించారు. ఇక్కడ పెద్ద బరి ఏర్పాటు చేయడంతో జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు.
- తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో ఈసారి పందేలు అట్టహాసంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఔత్సాహికులు తరలి రావడంతో నిర్వాహకులు భారీ స్క్రీన్లు కూడా ఏర్పాటు చేశారు.
- రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల్లో గుండాటకు వేసిన సెట్టింగ్‌లను పోలీసులు తొలగించారు.
- కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల్లో కోడిపందేలు నిర్వహించినప్పటికీ గుండాటలను పోలీసులు అడ్డుకున్నారు. ఫలితంగా నిర్వాహకులు పెద్దగా కోడిపందేలు నిర్వహించలేదు. దీంతో ఆయా ప్రాంతాలకు చెందిన ఔత్సాహికులు గోపాలపురం నియోజకవర్గం ద్వారకా తిరుమలలో ఏర్పాటు చేసిన కోడిపందేలు, గుండాటకు భారీగా తరలి వెళ్లారు.
- మొత్తం మీద గుండాటలను కట్టడి చేసిన ప్రభావం కోడిపందేలపై పడింది.



మండపేట మండలం మారేడుబాకలో గుండాట శిబిరాన్ని తొలగిస్తున్న డీఎస్పీ బాలచంద్రారెడ్డి



అల్లవరం మండలం రెల్లుగడ్డ పందెంబరిలో గుండాట టేబుల్స్‌ను తొలగిస్తున్న పోలీసులు

ప్రభల తీర్థానికి భారీ బందోబస్తు

అంబాజీపేట: మొసలపల్లి పంచాయతీ పరిధి జగ్గన్నతోటలో ఈ నెల 16న నిర్వహించే ప్రభల తీర్థానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ముగ్గురు సీఐలు, 11 మంది ఎస్సైలతో పాటు, 200 మంది ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులను కొత్తపేట డీఎస్పీ కేవీ రమణ నియమించారని సీఐ డి.ప్రశాంత్‌కుమార్, ఎస్సై ఎ.చైతన్యకుమార్ తెలిపారు. తీర్థంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు, అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభల నిర్వాహకులకు, పోలీసులకు తీర్థానికి వచ్చే భక్తులు సహకరించాలని కోరారు. తీర్థంలోకి ప్రభల వెంట ఎటువంటి సినీ, రాజకీయ ఫ్లెక్సీలు తీసుకురావద్దని, దీనిని ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రత్నగిరిపై సంక్రాంతి సంబరాలు



రత్నగిరిపై ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు

అన్నవరం: రత్నగిరిపై సత్యదేవుని సన్నిధిలో శనివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఆలయ ప్రాంగణంలో గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించేలా చేసిన ఏర్పాట్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ధాన్యపురాశి మీద వినాయకుడు, గుడిసె, వరి ఆకుమడి, బొమ్మల కొలువు, తాటి, ఈత, కొబ్బరి చెట్లు, సంప్రదాయ పిండివంటలు, గంగిరెద్దుల వాళ్లు, గోవులు, బుడబుక్కల వాళ్లు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. తుని తపోవనానికి చెందిన శ్రీసచ్చిదానంద సరస్వతి స్వామీజీ సంక్రాంతి వేడుకలను ప్రారంభించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ హాజరయ్యారు. ఈఓ సత్యనారాయణ మూర్తి, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



ధాన్యపురాశి మీద వినాయకుడు

భక్తి భావనతో..కలసికట్టుగా..

- భారీగా తరలివస్తున్న ఉత్తరాది రాష్ట్రాల భక్తులు
- శీతాకాలంలో అన్నవరానికి పోటెత్తుతున్న వైనం
- బస్సుల్లో ప్రయాణం..అందులోనే వంట ఏర్పాట్లు
- ఒకే మాట..ఒకే యాత్రగా సాగుతున్న పయనం



రత్నగిరిపై ప్రకాష్ సదన్ వద్ద నిలిపిన ఉత్తరాది భక్తుల టూరిస్ట్ బస్సులు

అన్నవరం: శీతాకాలం వస్తే ఉత్తరాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రావడం సహజం. పుణ్య క్షేత్రాలను దర్శించి వీరు తిరిగి స్వస్థలాలకు వెళుతుంటారు. చాలా కాలంగా జరుగుతున్న ఆనవాయితీ ఇది. సాధారణంగా ఉత్తరాది రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఝార్కండ్, చత్తీస్‌ఘడ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో డిసెంబర్‌లో పంటల సీజను పూర్తవుతుంది. దీంతో ఎక్కువ మంది కుటుంబ సమేతంగా తీర్థయాత్రలకు బయలుదేరుతుంటారు. వీరిలో ఎక్కువగా మధ్యతరగతికి చెందిన మధ్యవయస్కులే ఉండటం విశేషం.

పోటెత్తుతున్న ఉత్తరాది భక్తులు

అన్నవరంలో కొలువైన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీవీర వేంకట సత్యనారాయణ స్వామివారి ఆలయానికి ఏటా మాదిరిగానే ఈసారి కూడా పెద్ద సంఖ్యలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. గత నెలాఖరు నుంచి మొదలైన వీరి రాక ఈనెలలో మరింత పెరిగింది. గతంలో అందరూ టూరిస్ట్ బస్సుల్లో తీర్థయాత్రలు చేసేవారు. ఇప్పుడు పలు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వస్తున్నారు. ట్రైన్లు, కార్లలో యాత్రలకు వచ్చేవారు ఎక్కువ. టూరిస్ట్ బస్‌లలో ప్రయాణించేవారు చాలా తక్కువ. కానీ ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు మాత్రం ఇప్పటికీ అందరూ కలసికట్టుగా టూరిస్ట్ బస్‌లలోనే యాత్రలు చేస్తుండడం విశేషం.వందల కిలోమీటర్లు దూరం ఈ తరహాలోనే ఓపికగా ప్రయాణిస్తున్నారు. కనీసం పది బస్సులకు తక్కువ కాకుండా వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. వీరు రత్నగిరిపై బస్‌లను నిలిపివేసి సత్యదేవుని దర్శనానికి నడిచి వెడతారు. మరలా వచ్చిన దారినే తిరిగి బస్ వద్దకు చేరుకుంటారు. స్వామివారి దర్శనం చేసుకుని వచ్చేలోపు వంట పని వారు భోజనానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

సొంత వంట...



టూరిస్ట్ బస్ వద్ద చపాతీలు, పూరీలు తయారు చేస్తున్న దృశ్యం

ఉత్తరాది ప్రయాణికులు బస్సులలో తమ వెంట వంటసామగ్రి, పొయ్యిలు, గ్యాస్ సిలిండర్లు కూడా తెచ్చుకుంటున్నారు. స్వామివారిని దర్శించాక బస్ వద్దకు చేరుకుని వంటలు చేసుకుని సామూహికంగా భోజనం చేస్తున్నారు. బయట ఎక్కడా ఆహారం కొనుక్కుని తినరు. ఫలహారమైనా, చపాతీలైనా, పూరీలైనా వండుకోవల్సిందే. ప్రతీ బస్‌లో ఒక వంట మేస్త్రి, ఇద్దరు సహాయకులు ఉంటారు. వీరికి మరికొంతమంది భక్తులు రొటేషను పద్ధతిన సహాయం చేస్తారు. ఎక్కువగా చపాతీలు, పూరీలు తింటున్నారు. టమాట బంగాళాదుంప కూర ఉంటుంది. గోధుమ పిండి, నూనె, బంగాళాదుంపలు, టమాటాలు ఇతర కూరగాయలు తెచ్చుకుంటున్నారు. ఇవి అయిపోతే మరలా స్థానికంగా కొనుక్కుంటామని ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాంమనోహర్ చెప్పారు. వండుకున్న ఆహారాన్ని అందరూ వరుసగా కూర్చుని ముచ్చట గొలిపేలా తింటున్నారు. దగ్గరలో సత్రాలు ఉంటే వాటిలో హాళ్లు అద్దెకు తీసుకుని బస చేస్తున్నారు. సత్రాలు లేకపోతే బస్‌ల వద్దనే విశ్రమించడం వీరికి అలవాటు. ఈ నెలాఖరు వరకు ఉత్తరాది భక్తుల యాత్ర కొనసాగుతుందని భావిస్తున్నారు. ఎవరికివారే యమునా తీరే అన్నట్లుగా మారిపోతున్న కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో వీరంతా ఇలా సామూహికంగా రావడం ఆకట్టుకుంటోంది. అందరిదీ ఒకే మాట, ఒకే యాత్ర అనే పద్ధతిలో పుణ్యక్షేత్రాలు దర్శించడం ముచ్చట గొలుపుతోంది.

'మాగ్నా'లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక మాగ్నా మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా స్త్రీలకు ఆపరేషన్లు, చిన్నపిల్లలకు వైద్యసేవలు ఉచితంగా అందిస్తున్నట్లు వైద్యులు డాక్టర్ చందన పర్వతవర్ధిని, డాక్టర్ కొండేటి వెంకట దుర్గాప్రసాద్ తెలిపారు. గైనకాలజీ స్త్రీల, ప్రసూతి విభాగంలో సాధారణ కాన్పు, నొప్పి లేకుండా కాన్పు, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, సిజేరియన్, గర్భసంచి తొలగించడం, అండాశయంలో కణితులు తొలగించడం, సంతానం కోసం ఆపరేషన్, సంతానం కలగకుండా ఆపరేషన్, ట్యూబ్‌లో ప్రెగ్నెన్సీ తొలగించడం వంటి వైద్యసేవలు అందిస్తామని డాక్టర్ పర్వతవర్ధిని తెలిపారు. పీడియాట్రిక్స్ విభాగంలో నియోనాటాలజీ, అప్పుడే పుట్టిన శిశువు నుంచి 28 రోజుల వరకూ అన్ని రకాల వ్యాధులకు చికిత్స చేస్తామని, పురిటి పిల్లలు, చిన్న పిల్లలకు ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు, వార్మర్ కేర్, ఫొటోథెరపీ యూనిట్, శిశువులకు వచ్చే పచ్చ కామెర్లకు, రక్తమార్పిడి వైద్యసేవలతో పాటు అత్యాధునిక వెంటిలే

మాగ్నా లోగో

గృహ నిర్మాణానికి వన్నె తెచ్చే
అమరావతి మార్బుల్స్, గ్రానైట్స్

రాజమహేంద్రవరం రూరల్: గత 19 ఏళ్లుగా రాష్ట్రంలో వివిధ బ్రాంచిలతో ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తూ.. స్వస్థలం రాజమహేంద్రవరం లాలాచెరువులో అతి పెద్ద సంస్థగా అమరావతి మార్బుల్స్ అండ్ గ్రానైట్స్ షోరూమును ప్రారంభించామని అధినేత ఎన్.గోపీకృష్ణ తెలిపారు. తమ వద్ద గృహనిర్మాణానికి వన్నె తెచ్చే ఇంపోర్టెడ్ గ్రానైట్, ఇటాలియన్ మార్బుల్, స్మార్ట్ మార్బుల్, క్వార్ట్జ్, మార్బుల్ కెమికల్స్, వెర్టిఫైడ్ టైల్స్, డొమెస్టిక్ గ్రానైట్, శానిటరీవేర్ అందరికీ అందుబాటు ధరల్లో అందిస్తున్నామని వివరించారు. అపార అనుభవం కలిగిన గ్రానైట్, మార్బుల్స్ లేయింగ్ మేస్త్రీలు అనుక్షణం అందుబాటులో ఉంటారన్నారు. తమ వద్ద నాణ్యమైన గ్రానైట్, మార్బుల్స్ తక్కువ ధరల్లో లభిస్తాయని గోపీకృష్ణ తెలిపారు.

అను ఇంటీరియర్స్, ఫర్నిషింగ్స్‌తో ఇంటికి సోయగాలు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక తిలక్ రోడ్డులోని తమ సంస్థ ద్వారా ఉభయ గోదావరి జిల్లాల్లోని ఖాతాదారులకు 19 సంవత్సరాలుగా విశిష్ట సేవలందిస్తున్నామని అను ఇంటీరియర్స్ అండ్ ఫర్నీషింగ్స్ నిర్వాహకులు పి.కుమార్ తెలిపారు. తమ వద్ద సరికొత్త ఫర్నిషింగ్స్, కర్టెన్లు, వాల్‌పేపర్లు, కార్పెట్లు, రిమోట్ కర్టెన్లు, ఆర్టిఫిషియల్ గ్రాస్, బ్లైండ్స్, 5డి వాల్‌పేపర్లు, పీవీసీ ఫ్లోరింగ్, ఎక్స్‌టీరియర్ బ్లైండ్స్, వాటర్ ప్రూఫ్ మ్యాట్లు, ఇంటీరియర్స్ అండ్ ఎక్స్‌టీరియర్స్, సోఫా ఫ్యాబ్రిక్స్ వంటి అన్ని రకాల ఇంటీరియర్స్ తమ వద్ద అందుబాటు ధరల్లో లభిస్తాయని కుమార్ వివరించారు.

ఎస్‌కేఆర్ స్మార్ట్‌సిటీలో రెడీగా ఓపెన్ ప్లాట్లు, ఇళ్లు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాజానగరం ఊరికి చేర్చి తహసీల్దార్ కార్యాలయం వెనుక రుడా అనుమతులు పొందిన ఎస్‌పీ రాజు ఇన్‌ఫ్రా వారి ఎస్‌కేఆర్ స్మార్ట్‌సిటీలో ఓపెన్ ప్లాట్లు, ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయని మేనేజింగ్ డైరెక్టర్లు ఎస్‌పీ రాజు, కోన మోహన్ తెలిపారు. 166 చదరపు గజాల్లో రూ.39 లక్షలకే ఇండిపెండెంట్ హౌస్‌ను సంక్రాంతి కానుకగా ప్రత్యేక ఆఫర్‌పై అందిస్తున్నామని చెప్పారు. ఈ స్మార్ట్‌సిటీలో 40 అడుగుల సువిశాలమైన సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, విద్యుత్, వాటర్ ట్యాంక్, చుట్టూ అందమైన కాంపౌండ్ వాల్, పార్క్ అభివృద్ధి చేశామని తెలిపారు. ఎస్‌కేఆర్ స్మార్ట్‌సిటీ మెడికల్ కాలేజీకి, ఇంజినీరింగ్ కాలేజీలకు, పరిశ్రమలకు దగ్గరగా ఉందన్నారు.

సువిశాల ప్రాంగణంలో సాయికుమార్ వాల్వ్స్ అండ్ కాక్స్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): లాలాచెరువు స్వరూప్ నగర్‌లోని సువిశాల ప్రాంగణంలో తమ సాయికుమార్ వాల్వ్స్ అండ్ కాక్స్ సంస్థ ఉందని అధినేత రొబ్బి విజయకుమార్ తెలిపారు. ఆశీర్వాద్ కంపెనీ ప్లంబింగ్, అగ్రికల్చర్, వాటర్ ట్యాంక్స్, సీపీ ఫిటింగ్స్‌కు తాము జిల్లా ఏకైక అధీకృత డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నామన్నారు. ట్రూబోర్ కంపెనీకి కోస్టల్ ఆంధ్రా డిస్ట్రిబ్యూటర్‌గా ఉన్నామని చెప్పారు. అన్ని కంపెనీల సీపీవీసీ, యూపీవీసీ, ఎస్‌డబ్ల్యూఆర్, అగ్రికల్చర్, శానిటరీ, సీపీ ఫిటింగ్స్‌ను హోల్‌సేల్‌గా సరఫరా చేస్తామని వివరించారు.

పెయిన్ ఇనిస్టిట్యూట్‌లో నొప్పికి ఆపరేషన్ లేకుండా పరిష్కారం

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక జేఎన్ రోడ్డులోని వాడ్రేవు నగర్‌లో పెయిన్ ఇనిస్టిట్యూట్ అభయ ఎమర్జెన్సీ సెంటర్‌లో నొప్పికి ఆపరేషన్ లేకుండా దీర్ఘకాలిక పరిష్కారం లభిస్తుందని పెయిన్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రసన్న తెలిపారు. రాజమహేంద్రవరంలో మొట్టమొదటిగా ఆధునిక పద్ధతులతో నొప్పికి చికిత్స అభయ ఆసుపత్రిలో ప్రారంభం కానుందని చెప్పారు. నడుము, మోకాలు, భుజం, కండరాల నొప్పులు, దీర్ఘకాలిక తలనొప్పి, సయాటికా, క్యాన్సర్, దీర్ఘకాలిక కడుపు నొప్పి, పాదాల నొప్పి/మంట, నరాల నొప్పి/మంట, డయాబెటిక్ న్యూరోపతి, ఫైబ్రోమైయాల్జియా వంటి వాటితో పాటు శరీరంలోని ఏ భాగంలోనైనా నొప్పి, కీళ్ల నొప్పులతో బాధ పడేవారికి ఆపరేషన్ లేకుండా ఆధునిక పద్ధతుల్లో పరిష్కారం చూపుతామని డాక్టర్ ప్రసన్న వివరించారు.

85 వసంతాల జెట్టీ జ్యూయలర్స్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): నగరంలో 1940లో జెట్టి సూర్యారావు స్థాపించిన జెట్టీ జ్యూయలర్స్ (కోటగుమ్మం) బంగారం వ్యాపారంలో 85 సంవత్సరాలు పూర్తి చేసుకుందని వరుణ్ జెట్టీ తెలిపారు. విదేశాల్లో చదువుకుని వచ్చి, బంగారు ఆభరణాలు, డైమండ్ జ్యూయలరీ తయారీలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని చెప్పారు. నవతరానికి నచ్చేలా డిజైనర్, సంప్రదాయ జ్యూయలరీని ఖాతాదారులు కోరిన విధంగా సకాలంలో తయారు చేసి ఇస్తున్నామన్నారు.

విశ్వసనీయతే పునాదిగా శ్రీవెంకటేశ్వరా ఫైనాన్స్

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ముప్ఫయ్యేళ్లుగా సేవలందిస్తున్న శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ ప్రస్థానం రాజమహేంద్రవరం లక్ష్మీవారపుపేట కేంద్రంగా ప్రారంభమైందని మేనేజింగ్ డైరెక్టర్ రావిపాటి మదనగోపాల్ తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో రైతులకు, వ్యాపారులకు బంగారు నగలపై రుణాలు ఇస్తున్నారు. బంగారంపై 50 పైసల నుంచి అతి తక్కువ వడ్డీ రేటులోను, ఎక్కువ అప్పు కావాలనుకునే వారికి గరిష్టంగాను ఇస్తున్నామన్నారు. ఇతర సంస్థల్లోని బంగారాన్ని ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకూ ఉచితంగా బదిలీ చేసుకునే సౌకర్యం ఉందని తెలిపారు. మెయిన్ రోడ్డు, దానవాయిపేట, ప్రకాశం నగర్‌లలో తమ సంస్థ బ్రాంచిలు ఉన్నాయన్నారు. ఆదివారం కూడా గోల్డ్ లోన్లు మంజూరు చేస్తామని మదనగోపాల్ తెలిపారు.

రోబోటిక్ లేజర్ లాసిక్‌తో కళ్లజోడుకు చెక్

అనపర్తి: కళ్లజోడుతో పని లేని అత్యాధునిక జర్మన్ రోబోటిక్ లేజర్ లాసిక్ టెక్నాలజీ ద్వారా అనపర్తిలోని నారాయణరెడ్డి కంటి ఆస్పత్రి వైద్యసేవలు అందిస్తోంది. 1974లో ప్రముఖ కంటి వైద్యులు తేతలి సత్యనారాయణరెడ్డి నెలకొల్పిన నారాయణరెడ్డి ఈ ఆస్పత్రి అనపర్తికి రాష్ట్రవ్యాప్త గుర్తింపు తెచ్చింది. తండ్రి బాటలోనే ఆయన తనయుడు డాక్టర్ వెంకటరామిరెడ్డి, కోడలు డాక్టర్ సంధ్యారెడ్డి కంటి వైద్యంలో ఎప్పటికప్పుడు ఆధునిక పరిజ్ఞానాన్ని సామాన్యులకు అందుబాటులోకి తీసుకువస్తున్నారు.

వంద సంవత్సరాలుగా 'కాళేపల్లి' బంగారు సేవ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): కాళేపల్లి వీర్రాజు అండ్ కో జ్యూయలర్స్ ప్రస్థానం 1923లో మొదలైందని ఆ సంస్థ అధినేత కాళేపల్లి ప్రసాద్ తెలిపారు. కాళేపల్లి వీర్రాజుతో మొదలైన తమ బంగారం వ్యాపారం ప్రస్థానం అందరి ఆదరాభిమానాలతో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని చెప్పారు. ఇకపై కూడా తమపై ఆదరాభిమానాలు చూపాలని కోరారు. నవ్యమైన, నాణ్యమైన బంగారు వస్తువులను (91.6) అతి తక్కువ తరుగు, మజూరీతో అందిస్తున్నామని చెప్పారు. త్వరలో టి.నగర్‌లో తమ నూతన షోరూము ప్రారంభిస్తున్నామని ప్రసాద్ చెప్పారు. ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

క్లుప్తంగా

భోగిదండ @ 500 అడుగులు


500 అడుగుల భోగిదండను ఊరేగిస్తున్న రంగాపురం గ్రామస్తులు

అమలాపురం రూరల్: భోగి పండగ సందర్భంగా సమనస పరిధి రంగాపురం గ్రామస్తులు 10 వేల పిడకలతో తయారు చేసిన 500 అడుగుల దండ పలువురిని ఆకర్షించింది. గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు భూపతిరాజు విశ్వనాథరాజు, కుటుంబ సభ్యులు శ్రీరామసత్య, కుమార్తెలు మౌక్తిక, కార్తీకతో కలసి, దేశీయ ఆవు పేడతో 15 రోజుల పాటు ఈ దండను తయారు చేశారు. గ్రామస్తులందరూ కలసి ఈ భోగి దండను ఊరే గించారు. భోగి మంట వద్ద శ్రీరామసత్య కుటుంబీకులు పూజలు చేశారు. అనంతరం భోగిమంటలో వేశారు. 2018లో 400 అడుగుల భోగిదండ తయారు చేశామని శ్రీరామసత్య తెలిపారు.

అందరికీ భోగ భాగ్యాలు కలగాలి


భోగి మంట వద్ద గోపూజ చేస్తున్న మంత్రి వేణు, ఆయన కుటుంబీకులు

రామచంద్రపురం: భోగి కొండంత సంతోషంతో పాటు ఆరోగ్య ఐశ్వర్యాలతో నిజమైన భోగాన్ని కలగజేయాలని, రానున్న రోజులన్నీ మరింత సుమధురంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు బీసీ సంక్షేమ, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ అన్నారు. పట్టణంలోని ఆయన నూతన గృహం వద్ద శనివారం భోగి మంట వేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. తొలుత భోగి పిడకలను భార్య వరలక్ష్మి, కుమారులు నరేన్, ఉమాశంకర్ దంపతుల ఆధ్వర్యంలో భోగిమంటల్లో వేసి, గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజామున స్థానికులు, పార్టీ నాయకులతో కలిసి మంత్రి వేణు భోగి పండగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పేదవాడికి నిజమైన సంక్రాంతిగా పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలనేదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని దాని ముందు సంక్షోభం కూడా తల వంచిందని చెప్పారు. పేదవారి అభ్యున్నతే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని మంత్రి వేణు అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ పార్టీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, పార్టీ నేతలు కుడిపూడి గణేష్, సూరంపూడి సుబ్రహ్మణ్యం, మల్లిడి సత్తిరెడ్డి, దొమ్మలపాటి సత్యనారాయణ అధిక సంఖ్యలో పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

భీమేశ్వరుని దర్శించుకున్న హైకోర్టు జడ్జి చక్రవర్తి


ద్రాక్షారామ భీమేశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి బీవీఎల్ఎన్ చక్రవర్తి కుటుంబం

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామిని రాష్ట్ర హైకోర్టు జడ్జి బీవీఎల్ఎన్ చక్రవర్తి శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ఈఓ పీటీవీ సత్యనారాయణమూర్తి(తారకేశ్వరరావు) ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. హైకోర్టు జడ్జి చక్రవర్తి తన కుటుంబంతో స్వామివారు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నంది మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఈఓ స్వామి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలను అందజేశారు.

పేకేరులో పర్యటించిన హైకోర్టు జడ్జి

కె.గంగవరం: మండల పరిధిలోని పేకేరు గ్రామంలో శనివారం హైకోర్టు జడ్జి బీవీఎల్ఎన్ చక్రవర్తి పర్యటించారు. స్థానికంగా పలు ఆలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు చేసి స్వామివార్లను దర్శించుకున్నారు. శివాలయ దేవస్థాన చైర్మన్ వెలిచేటి ప్రసాద్ చక్రవర్తికి కండువా వేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామ బియ్యంపేటలో సంక్రాంతి పురస్కరించుకుని జైశ్రీరామ్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గృహిణులు, యువతులు రంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. విజేతలకు చీరలు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షుడు గుత్తుల పరమేష్, అధ్యక్షుడు వాసంశెట్టి శంకర్రావు, కార్యదర్శి వాసంశెట్టి చిన్ని, ఉపాధ్యక్షుడు బాలం గణేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి చింతపల్లి వెంకటేశ్వరావు, రెడ్డి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

SUNDAY SPECIAL

పచ్చని సీమలో.. ప్రభవిస్తుందిలా..


వర్ణశోభితంగా ముస్తాబైన ప్రభలు

- నేటి నుంచి కోనసీమలో ప్రభల తీర్థాలు
- ప్రభ తయారీ ఒక మహాయజ్ఞం
- తయారీకి మూడు రోజుల సమయం
- ప్రతి క్రతువులోనూ అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం
- పలు వస్తువులు, వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం


ఐకమత్యమే బలం: బరువైన ప్రభను కలసికట్టుగా కాలువ దాటిస్తున్న యువకులు


ప్రభ ప్రాథమిక రూపం


పట్టు తప్పకుండా.. కొబ్బరి తాళ్లతో కట్టు

సాక్షి అమలాపురం/అంబాజీపేట: వాన కురిసి, వెలసిన వేళ.. నింగిలోని ఇంద్రధనస్సు కళ్ల ముందు ఆవిష్కృతమైతే.. ఇంటి ముందు వీధుల్లో నాట్యమాడితే.. రంగురంగుల పెద్ద పెద్ద సీతాకోక చిలుకలు పచ్చని చేల మధ్య ఎగురుతూ కనిపిస్తే.. ఎంత రమణీయంగా అనిపిస్తుందో.. కోనసీమలో జరిగే ప్రభల తీర్థాలను తిలకిస్తే అంతకు పదింతల అనుభూతి కలుగుతుంది. ఇరవై అడుగుల వెడల్పు.. నలభై అడుగుల ఎత్తున.. టన్నూటన్నున్నర బరువుండే ప్రభల ఊరేగింపులో శ్రమైకజీవన సౌందర్యం కనిపిస్తుంది. సామాజిక ఐక్యతను చాటుతూ వర్గాలకు అతీతంగా యువకులు ఈ ప్రభలను చక్కటి కట్టుబాటు, క్రమశిక్షణతో అలవోకగా మోస్తూంటారు. అది కూడా ఒకటీ రెండు గంటలు కాదు.. ఏకంగా పది నుంచి 24 గంటల పాటు ఈ ఊరేగింపు జరుగుతూంటుంది. ఈ ప్రభలను దర్శించేందుకు వచ్చిన భక్తులకు.. ఆ అపురూప దృశ్య వీక్షణం తనువును, మనస్సును పులకింపజేస్తుంది. మనసులో శివుని రూపాన్ని నిలుపుకొని.. శివనామ స్మరణతో తన్మయులవుతారు. ఇంతటి అద్భుత.. ఆధ్యాత్మిక దృశ్యం కనిపించేది కోనసీమ ప్రభల తీర్థాల్లోనే. సంక్రాంతి నుంచి ముక్కనుమ తరువాతి రోజు వరకూ కోనసీమ వ్యాప్తంగా ఇంచుమించు అన్ని మండలాల్లోనూ ప్రభల తీర్థాలు జరుగుతూంటాయి. చిన్నా పెద్దా అన్నీ కలిపి సుమారు 84 ప్రభల తీర్థాలు జరుగుతాయని అంచనా. సంక్రాంతి నాడు కొత్తపేటలో తొలి ప్రభల తీర్థం జరుగుతుంది. అంబాజీపేట మండలం జగ్గన్నతోట, మామిడికుదురు శివారు కొర్లగుంట, కాట్రేనికోన మండలం చెయ్యేరుల్లో కూడా పెద్దపెద్ద తీర్థాలు జరుగుతాయి.

ఇంద్రధనువును తలపించేలా..

ఆధ్యాత్మిక చారిత్రక ప్రాధాన్యం ఉన్న తీర్థాలకు ప్రభలు తయారు చేయడమే ఓ యజ్ఞంలా ఉంటుంది. ఇది ఎంతో వ్యయ ప్రయాసలతో కూడినది. ప్రభల తయారీలో మూడు రోజుల పాటు చేయి తిరిగిన నిపుణులు, గ్రామంలోని వివిధ వర్గాల వారి భాగస్వామ్యం ఉంటుంది. తాటి శూలం, టేకు చెక్క, పోక చెట్ల పెంటిలు, శివునికి ప్రీతిపాత్రమైన మర్రి ఊడలు, వెదురు బద్దలు ఉపయోగించి ప్రభను రూపొందిస్తారు. దిగువన టేకు చెక్క, మధ్యలో తాటి శూలం ఉంచుతారు. ఆ శూలంపై వెదురు బద్దలు ఉంచి వెదురు బద్దలను ఆంగ్ల అక్షరం ‘యు’ ఆకారంలో వంచి కట్టి, ప్రభకు ప్రాథమిక రూపం తీసుకువస్తారు. ప్రభ అందంగా కనిపించేలా మొగ్గ వేయడం ప్రత్యేకం. ప్రభకు అలంకరించే ఈ మొగ్గను తెల్లటి వస్త్రంతో పుష్పం ఆకారంలో అమర్చుతారు. ఇది చూపరులను ఎంతో ఆకట్టుకుంటుంది.

వెదురు బద్దల మధ్య రంగురంగుల నూలుదారాలు (కంకర్లు), రంగురంగుల నూతన వస్త్రాలను అందంగా అలంకరిస్తారు. కంకర్లతో ప్రత్యేకంగా తయారు చేసే అల్లికలో నిపుణులైన వ్యక్తులు పాల్గొంటారు. ప్రభపై పసిడి కుండ ఉంచి, దాని చుట్టూ నెమలి పింఛాలు అలంకరిస్తారు. ప్రభకు కింద భాగాన జేగంటలు వేలాడదీస్తారు. రైతులు తమ పొలాల్లో పండిన వరి కంకులతో తయారు చేసిన కుచ్చులను ప్రభలకు అమరుస్తారు. గుమ్మడి కాయలు, ఇతర కూరగాయలు, పెద్దపెద్ద పూలదండలతో ప్రభను అలంకరిస్తారు. ఇలా అలంకరించిన ప్రభలను చూసేందుకు రెండు కళ్లూ చాలవు. ఒక్కో ప్రభ నిర్మాణానికి, ఊరేగింపునకు కలిపి రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకూ ఖర్చవుతుంది.


రంగురంగుల కంకర్లతో ప్రభకు అల్లికలు

తరతరాలుగా ప్రభల తయారీ



ప్రభల తీర్థం అంటే మా పెదపట్నం గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది. మా గ్రామంలో 8 ప్రభలు తయారవుతాయి. ఊరంతా తెల్లవార్లూ ఊరేగింపు నిర్వహిస్తాం. తరతరాలుగా మా కుటుంబం ప్రభల తయారీ యజ్ఞంలో పాల్గొంటోంది.

– కోన జానికి రామారావు, పెదపట్నం, మామిడికుదురు మండలం

ఆరు తరాల నుంచి..



ఆరు తరాలుగా ప్రభకు కావలసిన ఏర్పాట్లన్నీ సిద్ధం చేస్తున్నాం. ఏటా ప్రభ తయారీకి సుమారు రూ.లక్ష ఖర్చవుతుంది. పెద్ద మొత్తమే అయినా.. ఏడాదికోసారి జరిగే స్వామివారి సేవకు వెచ్చించడం మహాభాగ్యంగా స్వీకరిస్తున్నాం.

– శ్రీపాద వెంకట సత్యనారాయణమూర్తి, గంగలకుర్రు అగ్రహారం, అంబాజీపేట మండలం

నాన్న నేర్పారు



డెబ్బై ఏళ్ల కిందటే మా తండ్రి ప్రభ తయారు చేసేవారు. ఆయనే నాకు ప్రభను తయారు చేయడం నేర్పారు. గత 45 ఏళ్ల నుంచి ప్రభ తయారు చేస్తున్నాను. భోగి రోజున స్నానం చేసి, ప్రభ తయారు చేయడం ఆనవాయితీగా వస్తోంది.

– మట్టపర్తి సూర్యప్రకాష్, గంగలకుర్రు అగ్రహారం, అంబాజీపేట మండలం

తీరిన సబ్జెక్టు టీచర్ల కొరత

- 343 మంది ఉపాధ్యాయుల సర్దుబాటు
- ప్రభుత్వ నిర్ణయంపై ఉపాధ్యాయ సంఘాల హర్షం

రాయవరం: ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరతను తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గత ఏడాది పదోన్నతికి విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ కౌన్సెలింగ్ నిర్వహించి తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 343 మంది ఎస్‌జీటీలకు సబ్జెక్టు టీచర్లుగా అవకాశం కల్పించారు. 2022 అక్టోబర్‌లో పదోన్నతికి విల్లింగ్ ఇచ్చిన ఎస్‌జీటీల్లో ఇంగ్లిషు 171, బయలాజికల్ సైన్స్ 49, గణితం 74, సోషల్ స్టడీస్ 49 మందిని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన పాఠశాలల్లో సర్దుబాటు చేశారు. దీంతో విద్యార్థులకు ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత తీరినట్లయింది. ఉపాధ్యాయుల పదోన్నతులకు ఈ నెల 13న రాజమహేంద్రవరంలో తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం కౌన్సెలింగ్ నిర్వహించారు.

పూర్తి పారదర్శకంగా..



ఉపాధ్యాయుల కౌన్సెలింగ్‌ను సీనియార్టీ ప్రకారం పూర్తి పారదర్శకంగా చేపట్టాం. తాత్కాలిక ప్రాతిపదికన సర్దుబాటు చేసిన ఉపాధ్యాయులు ఈ నెల 19న ఆయా పాఠశాలల్లో చేరాలి.

– ఎస్.అబ్రహం, డీఈఓ, తూర్పు గోదావరి

రెగ్యులర్ స్కేలు అమలు చేయాలి



పదోన్నతికి విల్లింగ్ ఇచ్చిన ఎస్‌జీటీలకు తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టడం హర్షణీయమే. అయితే వీరికి అలవెన్స్‌గా కాకుండా స్కూల్ అసిస్టెంట్ స్కేల్ అమలు చేయాలి. అప్పుడే పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు న్యాయం చేసినట్లవుతుంది.

– చింతాడ ప్రదీప్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు, పీఆర్‌టీయూ, కాకినాడ

విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా..



పదో తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం. పదోన్నతులు పొందిన వారికి కూడా కొంత ఊరట లభించింది. న్యాయపరమైన వివాదాలు తొలగిన వెంటనే పూర్తి స్థాయిలో పదోన్నతులు, బదిలీలు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

– వీరవల్లి గోపీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి, వైఎస్సార్ టీఎఫ్, కాకినాడ

చార్జీల బాదుడుపై కొరడా


- 18వరకూ రవాణాశాఖ ప్రత్యేక డ్రైవ్
- నిబంధనలు ఉల్లంఘనలపై కేసులు



నడకుదురులో వాహనాలను తనిఖీ చేస్తున్న ఎంవీఐ బుక్కా శ్రీనివాస్

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): సంక్రాంతి పండగను క్యాష్ చేసుకోవాలనుకునే ప్రైవేట్ ట్రావెల్స్‌పై రవాణాశాఖ కొరడా ఝుళిపిస్తోంది. సంక్రాంతికి వివిధ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వేళ్లే వారి సంఖ్య విపరీతంగా ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రైవేట్ ఆపరేటర్లు బస్సులు నడుపుతున్నారు. పండగ రోజుల్లో ఈ బస్సుల్లో సాధారణం కంటే అధిక చార్జీలు వసూలు చేస్తుంటారు. ఏడాదికి ఒకసారి సంక్రాంతికి వచ్చే అధిక ఆదాయం వదులుకోలేక తగిన ధ్రువపత్రాలు లేకుండా ప్రభుత్వానికి నిర్ణీత పన్నులు చెల్లించకుండా బస్సులను తిప్పుతుంటారు. ఇలా నిబంధనలకు విరుద్ధంగా అడ్డదారులు తొక్కే ప్రైవేట్ ట్రావెల్స్‌కు అడ్డకట్ట వెయ్యడానికి రవాణాశాఖ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా లగేజీ రవాణా చేస్తున్నా ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్నా కేసులు రాస్తున్నారు. బస్సు డాక్యుమెంట్లు, ట్యాక్స్ తదితర వాటిని పరిశీలిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే రూ.వెయ్యి నుండి 10వేల వరకూ జరిమానా విధిస్తున్నారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు నుండి వచ్చే వాహనాలను ఈత కోట, దివాన్‌చెరువు, బెండపూడి చెక్‌పోస్టు వంటి ముఖ్య ప్రాంతాలలో తనిఖీలు చేస్తున్నారు. కాకినాడకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేకంగా కరప మండలం నడకుదురు, సామర్లకోట ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. రోజూ ఉదయంతో పాటు సాయంత్రం 6గంటల నుంచి మర్నాడు ఉదయం 6 గంటల వరకూ ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేశారు. ఈ నెల 9నుంచి నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకూ 52 కేసుల ద్వారా రూ.1,52,600, తూర్పుగోదావరి జిల్లాలో 70 కేసులు, 2లక్షల 10వేలు,డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 45 కేసులు రూ.52వేలు అపరాధ రుసుము వసూలు చేశారు.

అధిక చార్జీలపై ప్రత్యేక డ్రైవ్



ముఖ్యంగా అధిక చార్జీలతో పాటు లగేజీ వంటి వాటిపై తనిఖీలు నిర్వహిస్తున్నాం. కేసులు నమోదు చేస్తున్నాం. ఉదయం, రాత్రి ప్రత్యేక బృందాలు ఈ నెల 18వరకూ వారికి నిర్దేశించిన ప్రదేశాల్లో తనిఖీలు నిర్వహిస్తారు. కాకినాడ నుండి వేళ్లే ..వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాం.

ఏ.మోహన్, జిల్లా రవాణాశాఖాధికారి

దగ్గు..తగ్గేదే లేదు

- ఈ సీజన్‌లో పెరుగుతున్న వ్యాధిగ్రస్తులు
- మూడు వారాలైనా తగ్గుముఖం పట్టని వైనం
- ఆయాసంతో ప్రభుత్వాసుపత్రిలో చేరుతున్న రోగులు


దగ్గు, కఫం, ఆయాసంతో ఆసుపత్రిలో చేరిన రోగులు

కంబాలచెరువు: తగ్గేదేలే అంటోంది దగ్గు. వచ్చిందంటే వారం నుంచి నెల రోజుల పాటు ఏకబిగిన మనిషికి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒంట్లో సత్తువను పీల్చి పిప్పి చేస్తోంది. శీతాకాలం ప్రభావం ఈసారి జిల్లాపై ఎక్కువగా కనిపిస్తోంది. దాని ఫలితమే ప్రతి ఇంటా దగ్గు. ప్రస్తుతం ఎక్కువ మంది దగ్గుతో బాధ పడుతున్నారు. క్రిస్మస్, కొత్త సంవత్సరం, సంక్రాంతి షాపింగ్‌లతో మార్కెట్లు, రోడ్లు కిటకిటలాడుతున్నాయి. షాపింగ్ మాల్స్, దుకాణాలకు వస్తున్న వారిలో 75 శాతం మంది దగ్గుతూనే కనిపిస్తున్నారు. రద్దీగా ఉండే రాజమహేంద్రవరం మెయిన్ రోడ్డు, కోటగుమ్మం, ఆర్టీసీ కాంప్లెక్స్, గోకవరం బస్టాండ్ ప్రాంతాల్లోని వస్త్ర దుకాణాల్లో ఈ ప్రభావం అధికంగా కనిపిస్తోంది. దగ్గు ప్రారంభమైంది అంటే తగ్గేందుకు కనీసం 15 రోజుల వ్యవధి పడుతోందని వైద్యులే చెబుతున్నారు. కోవిడ్ వచ్చి వెళ్లిన తర్వాత ఎక్కువ మంది ఆరోగ్య పరిస్థితిలో మార్పులు చోటుచేసుకున్నాయి. వైరస్ ప్రభావం ఊపిరితిత్తులపై ఎక్కువగా ఉంటోంది. దగ్గు వెంటనే తగ్గకపోవడానికి ఇదొక కారణమని వైద్యులు చెబుతున్నారు. తీవ్రత అధికంగా ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో దగ్గు కారణంగా ఆయాసంతో బాధపడుతూ వస్తున్న రోగుల సంఖ్య ఎక్కువగానే ఉందని ఆస్పత్రి వర్గాలు చెబుతున్నాయి.

రోగ నిరోధక శక్తి తగ్గిపోవడమే కారణం

గడచిన రెండేళ్లలో ఎక్కువ మందికి కోవిడ్ వైరస్ సోకింది. కొందరికి బయటపడింది. మరికొందరికీ సోకినా లక్షణాలు బయటపడలేదు. దీనివల్ల రోగ నిరోధక శక్తి తగ్గిపోయిందని వైద్యులు విశ్లేషిస్తున్నారు. ఈ కారణంగా అలర్జీలు వంటివి వస్తే తొందరగా తగ్గడం లేదని చెబుతున్నారు. గతంలో దగ్గు వస్తే ఐదు రోజుల్లోపు తగ్గిపోయేది. ఇప్పుడు మూడు వారాలైనా తగ్గడం లేదని లాలాచెరువుకు చెందిన దుర్గాప్రసాద్ చెప్పారు. తనను నెలరోజులపాటు బాధించిందన్నారు. దగ్గుతో పాటు సాయంత్రం పూట జ్వరం వస్తే ఎట్టిపరిస్థితుల్లోను అలసత్వం చేయవద్దని వైద్యులు సూచిస్తున్నారు.

రోజుకి 30 మంది వరకు ఓపీ

రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి వచ్చేవారిలో రోజుకు 30 మంది వరకు దగ్గు, కఫం, ఆయాసంతో వస్తున్న వారే ఉంటున్నారు. వీరిలో తీవ్ర అనారోగ్యంతో వ్యాధి ముదరబెట్టుకుని వస్తున్న వారు కూడా ఉంటున్నారు. గతంలో 10 రోజులు మందులు వాడితే తగ్గిపోయే దగ్గు తీవ్ర రూపం దాల్చింది. దగ్గుతో బాధపడే వారి సంఖ్య గత రెండేళ్లతో పోల్చితే సంఖ్య పెరిగింది. దగ్గు దేనివల్ల(అలర్జీ) వస్తోందో గుర్తించి వైద్యం సహాయం పొందాలి. దగ్గు అల్లోపతి మందుల కంటే ఇంటి చిట్కాలు, ఆయుర్వేదం వంటి సాధారణ చికిత్సలతోనే ఉపశమనం ఎక్కువగా ఉంటోందని కొందరు చెబుతున్నారు. దగ్గు, కఫం తగ్గేందుకు గోరు వెచ్చని నీరు తాగడం, మిరియాల పాలు తాగడం, కరక్కాయ బుగ్గన పెట్టుకోవడం, వెల్లుల్లి రెబ్బలు వాసన చూస్తుండం వంటి ఇంటి చిట్కాలతో ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

సొంత వైద్యం వద్దు



దగ్గు వస్తే చాలా మంది దగ్గరలోని మెడికల్ దుకాణంలోకి వెళ్లి యాంటీబయాటిక్స్ తెచ్చుకుని ఎడాపెడా వాడేస్తున్నారు. ఇది చాలా ప్రమాదకరం. వ్యాధి తీవ్రతను బట్టి యాంటీబయాటిక్స్ వాడాలి. వైద్యుని సలహా మేరకు సాధారణ మందులు వాడితే దగ్గు తగ్గిపోతుంది. కోవిడ్ వచ్చిన తర్వాత రోగనిరోధక శక్తి, అలర్జీల విధానం పూర్తిగా మారిపోయింది. దీంతో తొందరగా వ్యాధి తగ్గడం లేదు. ఇటీవల ఆసుపత్రికి వస్తున్న వారిలో దగ్గు, కఫం, ఆయాసంతో బాధపడుతూ వచ్చే వారి సంఖ్యే అధికంగా ఉంటోంది.

– డాక్టర్ ఎమ్.కిరణ్, ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు, ప్రభుత్వాసుపత్రి, రాజమహేంద్రవరం.

ఇంటింటికీ రక్షిత తాగునీరు

రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దాడిశెట్టి రాజా

తుని రూరల్: ఇంటింటికీ రక్షిత తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. ఎస్.అన్నవరం శివారు కవలపాడు గ్రామంలో కుళాయిల ద్వారా రక్షిత తాగునీటి సరఫరాను శనివారం మంత్రి దాడిశెట్టి రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సురక్షితమైన తాగునీరు అందక గ్రామస్తులు దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనువైన భూగర్భ జలాలు లేకపోవడంతో తుని మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లతో చర్చించి, తుని తాండవ నదిలో బోరుబావి తవ్వించి ఆ నీటిని ఇక్కడకు పంపింగ్ చేసి సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. దీంతో గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారమైందన్నారు. నియోజకవర్గంలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.48 కోట్లతో వాటర్ ట్యాంకుల నిర్మాణం, పైపులైన్ల విస్తరణ, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ పనులు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. గ్రామంలో ఇప్పటికే రహదారులు నిర్మించామని, మరో రెండు నెలల్లో సిమెంట్ కాలువలు నిర్మిస్తామన్నారు. తుని మున్సిపాలిటీ నుంచి గ్రామానికి తాగునీటి సరఫరాకు అంగీకరించడంలో కీలకపాత్ర వహించిన కోఆప్షన్ సభ్యుడు ఏలూరి బాలును గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. తుని మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు, డీసీసీబీ డైరెక్టర్ పోలిశెట్టి సోమరాజు, వైస్ ఎంపీపీ చోడిశెట్టి సత్యనాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతల రమణ, మైనార్టీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, వంగలపూడి కాంతారావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

గుర్తు తెలియని వాహనం ఢీకొని కార్మికుడి మృతి

గోపాలపురం: గుర్తు తెలియని వాహనం ఢీకొని కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జగన్నాథపురం వద్ద జాతీయ రహదారిపై శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామానికి చెందిన కె.రామారావు (55) గోపాలపురం మండలం జగన్నాథపురం వద్ద కోళ్ల ఫారంలో కూలీగా పని చేస్తున్నాడు. పనులు ముగించుకొని కుమారదేవం బయలుదేరిన రామారావు రోడ్డు దాటుతూండగా వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

22న రేవతి ఫౌండేషన్ సైన్స్ అవార్డు పోటీలు

కపిలేశ్వరపురం: రామచంద్రపురానికి చెందిన రేవతి సైన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 22న జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ అధ్యక్షుడు కె.శ్రీకృష్ణసాయి తెలిపారు. బాలికలకు సైన్స్‌పై అభిరుచి, ఆసక్తి పెంపొందిస్తూ వారిని దేశానికి భావి భారత మహిళా శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రేవతి సైన్స్ ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ×సైన్స్ అండ్ టాయ్స్‌॰ అనే అంశంపై ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు ఇప్పటికే విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించామన్నారు. విద్యార్థులు వారి ఆవిష్కరణలను ఈ నెల 22న వెంకటాయపాలెంలోని పేపకాయల సత్యనారాయణ ఫంక్షన్ హాల్‌లో ప్రదర్శిస్తారన్నారు. విజేతలకు నగదు బహుమతితో పాటు సైన్స్ పుస్తకాలు, పరికరాలను ఉచితంగా అందజేస్తామని శ్రీకృష్ణ సాయి తెలిపారు.

రత్నగిరి.. సంక్రాంతి సిరి



రత్నగిరిపై పల్లె సంస్కృతిని ప్రతిబింబించిన ఏర్పాట్లు

- భోగి మంట వెలిగించి వేడుకలు ప్రారంభించిన సచ్చిదానంద సరస్వతి స్వామీజీ
- ఆలయ ప్రాంగణంలో ఉట్టిపడిన గ్రామీణ సంస్కృతి

అన్నవరం: సంక్రాంతి తెలుగు వారి సాంస్కృతిక వారధి అని.. పల్లెలు, పంటలు, పశువులతో పెనవేసుకున్న మన సంస్కృతిని ఏటా గుర్తు చేసే అపురూపమైన పండగ అని తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామీజీ అన్నారు. భోగి పండగ సందర్భంగా రత్నగిరిపై రామాలయం ఆవరణలో సంక్రాంతి వేడుకలను ఆయన శనివారం ప్రారంభించారు. పండితుల మంత్రోచ్చారణ నడుమ ఉదయం ఆరు గంటలకు భోగి మంట వెలిగించారు. అనంతరం రామాలయం ఆవరణలో తెలుగు సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను ముఖ్య అతిథి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్ ప్రారంభించారు. స్టాల్స్‌ను స్వామీజీతో కలిసి తిలకించారు. స్వామివారి వార్షిక కల్యాణ మండపంలో సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ, అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, గ్రామీణ వాతావరణానికి ప్రతీక సంక్రాంతి అని అన్నారు.

పల్లె వాతావరణం ప్రతిబింబించేలా..

గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా రామాలయం ఆవరణలో చేసిన అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఒకవైపు పొంగలి వంట, ఇంకోవైపు భోగి మంట, మరోవైపు పాడిపంటలను తలపించేలా ధాన్యం కళ్లం.. దానిపై వినాయకుని విగ్రహం.. వరి ఆకుమడి, పాడి ఆవులు, తెలుగు పౌరుషానికి ప్రతిరూపంగా నిలిచే కోడిపుంజులు, పొట్టేళ్లు, ఎడ్ల బండి, భోగిపండ్లు, బొమ్మల కొలువు, తాటి, ఈత చెట్లు, కొబ్బరి చెట్టు, జాలరి వల, పక్షుల గూళ్లు తదితర ఏర్పాట్లు అందరినీ అలరించాయి. వీటితో పాటు సంప్రదాయ జానపద కళారూపాలైన గంగిరెద్దుల వారు, కొమ్మదాసు, హరిదాసు, కళాకారుల కోలాట నృత్యాలతో ఆలయ ప్రాంగణమంతా శోభాయమానంగా మారిపోయింది. వీటికి తోడు స్వామివారి వార్షిక కల్యాణ వేదికపై సత్యదేవుడు, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వేంచేయించి, భక్తులు దర్శించే అవకాశం కల్పించారు. ప్రాంగణంలో కొలను, దాని మధ్యలో శ్రీకృష్ణుని విగ్రహం అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో దేవస్థానం ఈఓ సత్యనారాయణమూర్తి, అసిస్టెంట్ కమిషనర్ రమేష్‌బాబు, వేద పండితులు ముష్టి కామశాస్త్రి, గొల్లపల్లి ఘనపాఠి, యనమండ్ర శర్మ, ప్రధానార్చకులు ఇంద్రగంటి నరసింహమూర్తి, కోట శ్రీనివాస్, ఉప ప్రధానార్చకులు కంచిభట్ల సాయి, శర్మ, పరిచారకులు యడవిల్లి చిన్న తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం పీఆర్ఓ కృష్ణారావు, లక్ష్మీనారాయణ తదితరులు ఏర్పాట్లు చేశారు.



భోగి మంటను వెలిగిస్తున్న సచ్చిదానంద స్వామీజీ. చిత్రంలో ఎమ్మెల్యే పర్వత శ్రీపూర్ణచంద్ర ప్రసాద్



భక్తులకు స్వామీజీ అనుగ్రహభాషణం

కన్నుల పండువగా
గోదాదేవి కల్యాణం



వాడపల్లిలో స్వామి వారి గ్రామోత్సవం



కల్యాణోత్సవానికి తరలివచ్చిన భక్తులు

- వైభవంగా గ్రామోత్సవం
- పట్టువస్త్రాల సమర్పణ
- వాడపల్లికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు



డ్రైఫ్రూట్స్ అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం గోదాదేవి కల్యాణం కడు రమణీయంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని కన్నులారా తిలకించి, పులకించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారిని జీడిపప్పు, బాదంపప్పుతో పాటు ఇతర డ్రైఫ్రూట్లు, ప్రత్యేక పుష్పాలతో అందంగా అలంకరించారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, పుణ్యాహవాచనం తదితర కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో గోదాదేవి శ్రీరంగనాథుని కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. స్వామి వారికి ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కల్యాణోత్సవంలో అవివాహితులైన యువతీ యువకులు పాల్గొంటే కల్యాణం జరుగుతుందన్నది భక్తుల విశ్వాసం. దీంతో అధిక సంఖ్యలో యువతీ యువకులు తరలివచ్చారు. కల్యాణోత్సవం సందర్భంగా స్వామి, అమ్మవార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్న సమారాధన చేశారు. మండల కేంద్రం ఆత్రేయపురంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి, రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో కూడా గోదా కల్యాణం ఘనంగా నిర్వహించారు.



కాలుదువ్విన కోడి



సంప్రదాయ కోడిపందేల వద్ద మహిళల సందడి

మధురపూడి: పందెం కోడి కాలు దువ్వింది.. సంక్రాంతి వేళ సందడి తెచ్చింది.. కోరుకొండ మండలం బూరుగుపూడి ఎయిర్‌పోర్టు సమీపంలో భారీ స్థాయిలో సంప్రదాయ కోడి పందేలు జరిగాయి. వైఎస్సార్ సీపీ నాయకుడు కంటే సత్తిబాబు, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు కంటే వినయ్‌తేజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పందేలను రాజానగరం ఏఎంసీ చైర్మన్ నక్కా రాంబాబు ప్రారంభించారు. దీనికి పీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ కుటుంబ సమేతంగా హాజరుకాగా, జెడ్పీటీసీ కర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మహిళలు సైతం ఈ పందేల వద్ద సందడి చేయడం విశేషం.

వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

అమలాపురం టౌన్: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు. సంక్రాంతి సందర్భంగా దూర ప్రాంతాల నుంచి సొంతూర్లకు వచ్చిన వారు కుటుంబ సమేతంగా స్వామి దర్శనానికి రావడంతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ కమిటీ చైర్మన్ దూడల వెంకట వీరితాదేవి, ఈవో దూనబోయిన సాయిబాబు ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశారు.

ఆలయ అర్చకులు పెద్దింటి లక్ష్మీ నరసింహాచార్యులు, పెద్దింటి సత్యనారాయణాచార్యుల ఆధ్వర్యంలో సుదర్శన హోమం నిర్వహించారు.



వేంకటేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

ఆర్టీసీ బస్సు.. ఆటో ఢీ



కొత్తూరు సెంటర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోలో ఇరుక్కుపోయి మృతి చెందిన సతీష్

ఆలమూరు: స్థానిక మండపేట రోడ్డులోని కొత్తూరు సెంటర్‌లో శనివారం ఆర్టీసీ బస్సు, ఆటో ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్సై ఎస్.శివప్రసాద్ కథనం ప్రకారం.. రావులపాలెం నుంచి కాకినాడ వెళుతున్న ఆర్టీసీ బస్సు స్థానిక శ్రీ దుర్గాదేవి ఆలయం వద్ద ఎదురుగా వస్తున్న కూరగాయల ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంతో ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బృందావనం సతీష్ (38) ఆటోలో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. అందులో ప్రయాణిస్తున్న మెర్ల దేవీ చంద్రరావు తీవ్రంగా గాయపడటంతో పోలీసులు 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఉదయం మంచు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎదురుగా వస్తున్న వాహనాలు సరిగ్గా కనిపించక ఈ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. ఎస్సై శివప్రసాద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

కొత్తిమీర అమ్ముకుని వస్తూండగా..

ఆత్రేయపురం: ఈ ప్రమాదంలో సతీష్ మృతి చెందడంతో అతడి స్వగ్రామం ర్యాలిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సతీష్‌కు భార్య కనకదుర్గ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సతీష్ కొత్తిమీర వ్యాపారం చేసుకునేందుకు ఆటోలో ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్‌కు వెళ్లాడు. అక్కడ కొత్తిమీర అమ్ముకుని తిరిగి వస్తూండగా ఈ ప్రమాదం జరిగింది. సతీష్ మృతితో అతడి కుటుంబం అనాథగా మిగిలింది. కుటుంబ అవసరాలకు అతడి సంపాదనే ఆధారం. అతడి మృతితో తమకు ఇక దిక్కెవరంటూ భార్య, పిల్లలు బోరున విలపిస్తున్నారు.